manavishwam.com

# మన విశ్వం

VOICE OF THE PEOPLE-POWER OF TRUTH

తెలుగు వార్తా దినపత్రిక


MANA VISHWAM TELUGU DAILY








వరంగల్ | సంపుటి : 01 | సంచిక : 68 | సోమవారం 24 ఆగస్టు 2026 | పేజీలు : 8 | వెల : రూ.5 | PRGI, NO : TGTEL/26/A4450 | ఎడిటర్ : నమిండ్ల ప్రమోద్

# 420 హామీలు.. వెయ్యి రోజుల లెక్క!

- సెప్టెంబరు 2 నుంచి 'బాకీ కార్డుల'తో ఇంటింటికీ బీఆర్ఎస్
- 13 డిక్లరేషన్లు.. ఆరు గ్యారంటీలపై ప్రజల్లోకి
- వర్గాలవారీగా 'బాకీ కార్డులు'.. ఇంటింటికీ పంపిణీ
- పాలనా వైఫల్యాలు, ప్రజా సమస్యలనూ ఎండగట్టాలి
- పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ దిశానిర్దేశం

**హైదరాబాద్, ఆగస్టు 23 (మన విశ్వం):** కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజాక్షేత్రంలో పోరుకు బీఆర్ఎస్ సిద్ధమవుతోంది. 'వెయ్యి రోజుల పాలన.. నెరవేరని హామీలు' ప్రధాన అస్త్రంగా సెప్టెంబరు 2 నుంచి వారం రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ సీనియర్ నేతలు, ప్రజాప్రతినిధులు, రాష్ట్ర కమిటీ సభ్యులతో ఆదివారం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన నిరసనల కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. 420 హామీలు, 13 డిక్లరేషన్ లు, ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. వంద రోజుల్లోనే వాటిని అమలు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. వెయ్యి రోజుల పాలనలో ఏ వర్గానికి ఏమిచ్చారు? ఇంకా ఎంత బాకీ ఉందనే వివరాలను ప్రజల ముందుంచాలని సూచించారు.

**బాకీ ఎంత?.. లెక్కలతో ప్రజల్లోకి**

రైతులు, రైతు కూలీలు, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, నిరుద్యోగులు.. ఇలా ఒక్కో వర్గానికి కాంగ్రెస్ ఇచ్చిన హామీలను

◆ మిగతా 2లో..




# "తెలంగాణ ఎదుగుదలకు వారధులు కండి!"

- 'తెలంగాణ రైజింగ్'కు బ్రాండ్ అంబాసిడర్లుగా మారండి
- ప్రపంచ వేదికపై రాష్ట్ర ప్రగతి, అవకాశాలను చాటిచెప్పండి
- పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చేలా చొరవ చూపండి
- తెలుగు ప్రవాసులకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు
- లండన్‌లో మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆత్మీయ సమావేశం

**తెలంగాణ బ్యూరో, ఆగస్టు 23(మన విశ్వం):** తెలంగాణ అభివృద్ధిలో ప్రవాసులు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న తెలంగాణవాసులు రాష్ట్ర ప్రగతి, పెట్టుబడి అవకాశాలను అంతర్జాతీయ వేదికలపై చాటిచెప్పాలని కోరారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ముందుకు తీసుకెళ్తున్న 'తెలంగాణ రైజింగ్'కు బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం లండన్‌లో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం తెలుగు ప్రవాసులతో సమావేశమయ్యారు. వారితో ఆత్మీయంగా


◆ మిగతా 2లో..



## కష్టపడిన కార్యకర్తలకే పెద్దపీట

- పార్టీ పదవుల్లో శ్రమించిన వారికే ప్రాధాన్యం
- ఐదేళ్లుగా జెండా మోసిన కార్యకర్తలకు 70 శాతం అవకాశాలు
- ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్, క్షేత్రస్థాయి శ్రేణులకు తొలి ప్రాధాన్యం
- కొత్తగా చేరిన వారికి 20 శాతం అవకాశాలు
- అన్ని వర్గాలకు సమతుల్యతతో కమిటీల ఏర్పాటు
- కార్యకర్తల కష్టంతోనే కాంగ్రెస్‌కు అధికారం
- వచ్చే ఎన్నికల్లో 100 సీట్లే లక్ష్యం: పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్

● 2లో..



# 'కొండా'పై వేటు..?

## వరంగల్ కాంగ్రెస్‌కు చీటలేనా?

- సురేఖపై చర్య తీసుకుంటే రాజకీయ పరిణామాలపై ఉత్కంఠ
- ఉమ్మడి జిల్లాలో కొండా దంపతుల ప్రభావంపై పార్టీలో చర్చ
- గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టడంలో వరంగల్ స్థానాలదే కీలక పాత్ర
- మురళి సీరియస్‌గా తీసుకుంటే పలు నియోజకవర్గాల్లో సమీకరణాలు మారతాయనే అంచనా
- సురేఖపై చర్యతో బీసీల్లోనూ ప్రతికూల సంకేతాలు వెళ్లే అవకాశమంటున్న విశ్లేషకులు
- కూతురు వ్యాఖ్యలకు తల్లిపై చర్యేంటన్న ప్రశ్న..
- క్షేత్రస్థాయిలో సానుభూతి పెరుగుతోందనే చర్చ

**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 23 (మన విశ్వం):** మంత్రి కొండా సురేఖపై కాంగ్రెస్ అధిష్ఠానం చర్యలకు సిద్ధమవుతోందన్న ప్రచారం ఉమ్మడి వరంగల్ రాజకీయాల్లో కలకలం రేపుతోంది. ఒకవేళ ఆమెపై కఠిన చర్య తీసుకుంటే దాని ప్రభావం ఒక్క నియోజకవర్గానికో, ఒక నేతకో పరిమితం కాకుండా ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ రాజకీయ సమీకరణాలపైనే పడే అవకాశముందన్న చర్చ జోరందుకుంది. కొండా దంపతులకు ఉన్న రాజకీయ పట్టు, అనుచర వర్గం నేపథ్యంలో పార్టీ తొందరపడి నిర్ణయం తీసుకుంటే ప్రస్తుతం బలంగా ఉన్న కాంగ్రెస్‌కు కొన్ని నియోజకవర్గాల్లో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో

◆ మిగతా 2లో..



## పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో గడల శ్రీనివాసరావు

- జనసేన అభ్యర్థిగా ముందస్తు ప్రకటన
- ఖమ్మం-నల్లగొండ-వరంగల్ స్థానంపై గురి
- పట్టభద్రులు, ఉద్యోగులు, యువత గొంతుకగా నిలుస్తానన్న గడల
- మూడు ఉమ్మడి జిల్లాల మద్దతుతో విజయం సాధిస్తామని ధీమా

**ఖమ్మం, ఆగస్టు 23(మన విశ్వం) :** ఉమ్మడి ఖమ్మం-నల్లగొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జనసేన పార్టీ అభ్యర్థిగా డాక్టర్ గడల శ్రీనివాసరావు పేరును ముందస్తుగా

◆ మిగతా 2లో..



## 'ఆటో' సమ్మెకు బ్రేక్

- ప్రభుత్వంతో చర్చలు సఫలం.. నిరవధిక బంద్ విరమణ
- చార్జీల పెంపునకు సూత్రప్రాయ అంగీకారం
- కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు పచ్చజెండా
- ఓలా, ఉబెర్ తరహాలో ప్రభుత్వ యాప్‌కు కసరత్తు
- పాత ఆటోలను ఈవీలుగా మార్చుకుంటే రూ.1.50 లక్షల సాయం
- రూ.12 వేల హామీపైనా సానుకూల నిర్ణయానికి చర్యలు


● 2లో..

## పొంగులేటి.. తప్పు మీది.. సరిదిద్దాల్సింది మీరే!



- 'సారీ'తో సరిపెట్టొద్దు.. 22ఏ బాధితులకు న్యాయం చేయాలి
- 2 వేల మంది బాధితులను ఆఫీసుల చుట్టూ ఎందుకు తిప్పుతున్నారు?
- దరఖాస్తులు అడగకుండా పట్టా ఆస్తులను జాబితా నుంచి తొలగించాలి
- భూభారతిలో నిషేధిత జాబితాలు మాయం చేయడంలో మర్మమేంటి?
- అసెంబ్లీ సమావేశాల్లోగా పరిష్కరించకపోతే సభను స్తంభింపజేస్తాం
- రెవెన్యూ మంత్రి పొంగులేటికి హరీశ్‌రావు హెచ్చరిక

● 2లో..




## డీఈవో ఆఫీసులో 'ఆపరేటర్' రాజ్యం?

- బిల్లు నుంచి జీతం దాకా.. 'వసూళ్ల' ఆరోపణలు
- కంప్యూటర్ ఆపరేటర్.. సిస్టమ్ అనలిస్ట్‌లా పెత్తనమా?
- పీఎం శ్రీ బిల్లుల మంజూరుకు హెచ్‌ఎంల నుంచి డబ్బులంటూ ఫిర్యాదులు
- ఒప్పంద టీచర్ల పేరోళ్లకూ చేతివాటమనే ఆరోపణ
- స్కూల్ ఫర్నిచర్ ఇంట్లో?.. ఆడిట్ పేరుతోనూ వసూళ్లు?
- ఆఫీసంతా సీసీ కెమెరాలు.. ఆయన పనిచేసే చోటే ఎందుకు లేదు?
- విధుల్లో లేని సీఆర్పీకి జీతం చేయించారన్న ఆరోపణ
- రికార్డులు తెరిస్తే బయటపడనున్న అసలు కథ

**హన్మకొండ, ఆగస్టు 23 (మన విశ్వం) :** హోదా కంప్యూటర్ ఆపరేటర్.. కానీ వ్యవహారాల్లో మాత్రం సిస్టమ్ అనలిస్ట్‌ను మించిన హవా నడుస్తోందా? జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఆపరేటర్ (సిస్టమ్ అనలిస్ట్) వస్తున్న వరుస ఆరోపణలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. బిల్లుల మంజూరు నుంచి జీతాల పేరోళ్ల వంకు.. ఫర్నిచర్ నుంచి ఆడిట్ దాకా ఆయన ప్రమేయం, వసూళ్లు ఉన్నాయంటూ ఫిర్యాదులు రావడంతో 'ఓ ఆపరేటర్‌కు ఇంతటి కీలక వ్యవహారాల్లో అవకాశం ఎలా వచ్చింది?' అన్న ప్రశ్న తలెత్తుతోంది. పీఎం శ్రీ పాఠశాలల బిల్లులు మంజూరు చేయించేందుకు

◆ మిగతా 2లో..

# 'అవని'కి రూల్స్ వర్తించవా?

### ఒక అనుమతి.. రెండు చోట్ల దందా?




- భీమారంలో మహిళా కళాశాల.. కాకతీయనగర్‌లో 'అకాడమీ' ముసుగులో బాలురకు తరగతులు
- ప్రత్యేక అనుమతి ఉందా?.. లేక ఒకే పర్మిషన్‌తో రెండు కేంద్రాలా?
- నిబంధనల ఉల్లంఘన కనిపించదా?.. డీఐఈవో పర్యవేక్షణపై ప్రశ్నలు
- 'అందరూ ఇలాగే నడుపుతున్నారు' అంటూ యాజమాన్యం సమర్థించుకుంటోందనే ప్రచారం
- అధికారుల మౌనంపై అనుమానాలు.. సమగ్ర తనిఖీకి డిమాండ్

వివరాలు 2లో..

మన విశ్వం
VOICE OF THE PEOPLE-POWER OF TRUTH

# జీవో 97.. విద్యార్థుల గళం వింటారా?



తెలంగాణలో పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళన ఇప్పుడు విద్యారంగంలో ప్రధాన చర్చగా మారింది. జీవో 97ను రద్దు చేయాలంటూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు రోడ్డెక్కడం సాధారణ పరిణామంగా చూడలేం. తరగతి గదుల్లో చదువుకోవాల్సిన విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని నిరసనలకు దిగుతున్నారంటే వారి భవిష్యత్తుపై ఎంతటి ఆందోళన నెలకొందో ప్రభుత్వం గుర్తించాలి. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయకుండా కేవలం నిర్ణయాన్ని అమలు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగితే సమస్య మరింత జటిలమయ్యే అవకాశం ఉంది.

విద్యా వ్యవస్థలో కాలానుగుణంగా మార్పులు అవసరమే. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య విద్యను తీర్చిదిద్దడం, విద్యార్థులకు ఉపాధి అవకాశాలను పెంచడం, సాంకేతిక విద్యను మరింత బలోపేతం చేయడం స్వాగతించాల్సిన అంశాలే. అయితే ఏ సంస్కరణ అయినా విద్యార్థుల ప్రయోజనాలను మరింత మెరుగుపరిచేదిగా ఉండాలి తప్ప.. ఇప్పటివరకు వారికి అందుబాటులో ఉన్న అవకాశాలను కోల్పోతామేమోననే భయాన్ని కలిగించకూడదు.

జీవో 97 విషయంలో విద్యార్థుల్లో నెలకొన్న ప్రధాన సందేహాలకు ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. పాలిటెక్నిక్ విద్య స్వరూపంలో వచ్చే మార్పులేమిటి? డిప్లొమా కోర్సుల గుర్తింపుపై ప్రభావం ఉంటుందా? ఈసెట్ ద్వారా బీటెక్‌లో లేటరల్ ఎంట్రీ అవకాశాలు యథాతథంగా కొనసాగుతాయా? ఉన్నత విద్యకు వెళ్లాలనుకునే విద్యార్థులకు ఇప్పుడున్న అవకాశాలు భవిష్యత్తులోనూ ఉంటాయా? ఇటువంటి ప్రశ్నలకు అధికారికంగా, సందేహాలకు తావులేని సమాధానాలు రావాలి.

ప్రభుత్వం తీసుకొచ్చే ప్రతి మార్పునూ వ్యతిరేకించడమే విద్యార్థుల ఉద్దేశమని భావించడం సరికాదు. తమ చదువు, ఉద్యోగం, భవిష్యత్తుకు సంబంధించిన నిర్ణయాల్లో స్పష్టత కోరడం వారి హక్కు. వేలాది మంది విద్యార్థులను ప్రభావితం చేసే విధానపరమైన నిర్ణయాలు తీసుకునేటప్పుడు విద్యార్థి సంఘాలు, అధ్యాపకులు, సాంకేతిక విద్యా నిపుణులు, తల్లిదండ్రులతో విస్తృతంగా చర్చించడం ప్రజాస్వామ్య ప్రభుత్వ బాధ్యత.

ఆందోళనలు తీవ్రమయ్యాక చర్చలకు పిలవడం కంటే ముందుగానే అభిప్రాయాలను స్వీకరించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేదా అన్న ప్రశ్నకూ ప్రభుత్వం సమాధానం వెతకాలి. విద్యారంగంలో తీసుకునే నిర్ణయాలు ప్రయోగాలకు వేదిక కాకూడదు. ఒక నిర్ణయంలో లోపం జరిగితే దాని మూల్యం చెల్లించేది ప్రభుత్వం కాదు.. విద్యార్థుల తరమే. అందుకే వారి భవిష్యత్తుతో ముడిపడిన అంశాల్లో మరింత జాగ్రత్త అవసరం.

జీవో 97ను పూర్తిగా రద్దు చేయాలా, అవసరమైన సవరణలు చేయాలా అన్నది ప్రభుత్వం అన్ని వర్గాలతో చర్చించి నిర్ణయించాలి. విద్యార్థుల ప్రయోజనాలకు విఘాతం కలిగించే నిబంధనలు ఉంటే వాటిని మార్చేందుకు వెనుకాడకూడదు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మార్చుకోవడం ప్రతిష్ఠకు సంబంధించిన అంశంగా కాకుండా.. విద్యార్థుల ప్రయోజనాలను పరిరక్షించే బాధ్యతగా చూడాలి.

విద్యార్థుల చేతుల్లో ఉండాల్సింది నిరసన ప్లకార్డులు కాదు.. పుస్తకాలు. వారు గడపాల్సింది రోడ్లపై కాదు.. తరగతి గదుల్లో. ఆ పరిస్థితిని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉంది. జీవో 97 రద్దవుతుందా? సవరణలతో కొనసాగుతుందా? అన్న ఉత్కంఠకు వీలైనంత త్వరగా తెరదించాలి. విద్యార్థుల గళాన్ని ఆలకించి, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించే నిర్ణయం తీసుకోవాలి. ఎందుకంటే ఏ విద్యా సంస్కరణకైనా అంతిమ లక్ష్యం వ్యవస్థ కాదు.. విద్యార్థి భవిష్యత్తే కావాలి.

***– నమిండ్ల. ప్రమోద్, ఎడిటర్***

# కష్టపడిన కార్యకర్తలకే పెద్దపీట

నిజామాబాద్, ఆగస్టు 23 (మన విశ్వం): కాంగ్రెస్ కష్టకాలంలో పార్టీ జెండా మోసి.. క్షేత్రస్థాయిలో చెమటోడ్చిన కార్యకర్తలకు సంస్థాగత పదవుల్లో పెద్దపీట వేస్తామని పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. గత ఐదేళ్లుగా పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన వారికి 70 శాతం కల్పించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్‌తో పాటు గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేసిన కార్యకర్తలకు తొలి అవకాశం దక్కుతుందన్నారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి 20 శాతం మేర అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. నిజామాబాద్‌లో ఆదివారం నిర్వహించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంస్థాగత కమిటీల భర్తీలో అన్ని సామాజిక వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పిస్తూ సమతుల్యత పాటిస్తామని చెప్పారు. పార్టీ కోసం ఏళ్లుగా పనిచేస్తున్న వారిని విస్మరించే ప్రసక్తే లేదన్నారు.

**కార్యకర్తల శ్రమే అధికారానికి పునాది**

కాంగ్రెస్ అధికారంలోకి రావడం వెనుక కార్యకర్తల కృషే కీలకమని మహేష్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ పార్టీని వీడకుండా ప్రజల్లోకి తీసుకెళ్లిన కార్యకర్తల సేవలను కాంగ్రెస్ ఎప్పటికీ మరిచిపోదన్నారు. వారి సంక్షేమం, గౌరవానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూనే పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేస్తామన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 స్థానాల్లో విజయం సాధించి మరోసారి అధికారంలోకి రావడమే లక్ష్యమని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు నగేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొండాపై వేటు?.. వరంగల్ కాంగ్రెస్‌కు బీటలేనా?

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ సాధించిన విజయాలు రాష్ట్రంలో అధికారాన్ని అందుకోవడంలో కీలకంగా నిలిచాయి. ఈ నేపథ్యంలో కొండా సురేఖపై వేటు పడితే ఆ ప్రభావం వచ్చే ఎన్నికల సమీకరణాల వరకు వెళ్లవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా కొండా మురళి ఈ వ్యవహారాన్ని రాజకీయంగా తీవ్రంగా తీసుకుంటే వారి అనుచరగణం ఎలా స్పందిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

**బీసీల్లోనూ ప్రభావం?**

సురేఖ బీసీ సామాజికవర్గానికి చెందిన కీలక మహిళా నేత కావడంతో ఆమెపై కఠిన చర్య తీసుకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆ వర్గాల్లోకి ఎలాంటి సంకేతం వెళ్తుందన్న అంశాన్నీ పార్టీ పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇప్పటికే కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలకు తల్లి సురేఖను బాధ్యురాలిని చేస్తూ చర్యలు తీసుకోవాలన్న డిమాండ్లపై కొండా అనుచరుల్లో అసంతృప్తి వ్యక్తమవుతున్నట్లు చెబుతున్నారు. దీంతో వివాదం మొదలైనప్పటి కంటే ఇప్పుడు సురేఖపై క్షేత్రస్థాయిలో సానుభూతి పెరుగుతోందన్న వాదన కూడా వినిపిస్తోంది.

**పరకాలే వివాదానికి మూలమా?**

రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాలకు సంబంధించి వచ్చే ఎన్నికల అభ్యర్థులపై ముందస్తుగా స్పష్టత ఇవ్వని సమయంలో పరకాలలో మాత్రం సిట్టింగ్ ఎమ్మెల్యేకు అనుకూలంగా ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలే తాజా వివాదానికి ఆజ్యం పోశాయా? అన్న చర్చ కాంగ్రెస్ వర్గాల్లో సాగుతోంది. ఆ వ్యాఖ్యల తర్వాతే సుస్మిత తీవ్రంగా స్పందించారన్న వాదన కొండా వర్గం నుంచి వినిపిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో సురేఖపై చర్య తీసుకోవడం అంత సులభమైన రాజకీయ నిర్ణయం కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. చర్య తీసుకుంటే కొండా వర్గం స్పందన ఎలా ఉంటుంది? ఉమ్మడి వరంగల్‌లో కాంగ్రెస్ ఐక్యతపై ఎలాంటి ప్రభావం పడుతుంది? బీసీ వర్గాల్లో ఎలాంటి సంకేతాలు వెళ్తాయి? అన్న లెక్కలు ఇప్పుడు కీలకంగా మారాయి. అందుకే ‘ కొండా పై వేటు వేస్తారా?.. లేక వివాదానికి రాజీ మార్గం వెతుకుతారా?’ అన్నది కాంగ్రెస్‌లో ఉత్కంఠ రేపుతోంది.

# ‘ఆటో’ సమ్మెకు బ్రేక్

హైదరాబాద్, ఆగస్టు 23 (మన విశ్వం): ఆటో కార్మిక సంఘాలతో ప్రభుత్వం జరిపిన చర్చలు ఫలించాయి. పలు డిమాండ్లపై సానుకూలంగా స్పందించడంతో నిరవధిక బంద్‌ను విరమించేందుకు సంఘాలు అంగీకరించాయి. ఆర్టీసీ తరఫున ఈవీ ఆటోలు కొనుగోలు చేస్తారన్న ప్రచారంలో వాస్తవం లేదని రవాణాశాఖ అధికారులు స్పష్టం చేశారు. ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకరించింది. దాని విధివిధానాల ఖరారుకు సెప్టెంబరు 1న కార్మిక, రవాణా శాఖల అధికారులు, ఆటో సంఘాల ప్రతినిధులతో సంయుక్త సమావేశం నిర్వహించనున్నారు. 2012 నుంచి ఆటో చార్జీలు పెరగలేదన్న సంఘాల విజ్ఞప్తిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఎంత మేర పెంచాలనే అంశంపై నివేదిక తీసుకుని జీవో జారీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

**ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రత్యేక యాప్**

ఓలా, ఉబెర్ తరహాలో ఆటో సేవలకు ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రత్యేక యాప్‌ను తీసుకురావాలని నిర్ణయించారు. ఐటీ శాఖ ద్వారా దీనికి అవసరమైన ప్రక్రియ చేపట్టనున్నారు. ర్యాపిడో, ఓలా, ఉబెర్ తదితర సంస్థల ద్విచక్ర వాహనాల్లో ప్రయాణికుల రవాణాకు ఎల్లో ప్లేట్ ఉన్న వాటినే అనుమతించే అంశంపైనా నిర్ణయం తీసుకోనున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆటో కార్మికులకు ఏటా రూ.12 వేల సాయం అంశాన్ని రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. హైదరాబాద్ క్యూర్ పరిధిలో పాత డీజిల్, పెట్రోల్ ఆటోలను రెట్రోఫిట్‌మెంట్ ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చుకునేందుకు రూ.1.50 లక్షల సాయం అందించనుంది. కొత్త ఆటోల కొనుగోలుకూ సబ్సిడీ ఇవ్వాలని ఇప్పటికే నిర్ణయించింది. నగరంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు ఈవీ ఆటోలను ప్రోత్సహిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. చర్చల్లో రవాణాశాఖ కమిషనర్ ఇలాంబర్తి, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ లు రమేష్, చంద్రశేఖర్‌గౌడ్, శివలింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి.. తప్పు మీది.. సరిదిద్దాల్సిందీ మీరే!

హైదరాబాద్, ఆగస్టు 23(మన విశ్వం) : “పొంగులేటి గారూ.. తప్పు మీది. సారీ చెప్పి తప్పించుకుంటే సరిపోదు. ప్రభుత్వం చేసిన తప్పును యుద్ధప్రాతిపదికన సరిదిద్ది బాధితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత మీదే” అని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్‌రావు నిలదీశారు. 22ఏ నిషేధిత జాబితాలో తప్పుగా చేరిన పట్టా ఆస్తులను తొలగించేందుకు బాధితుల నుంచి దరఖాస్తులు కోరడం ఏమిటని ప్రశ్నించారు. బోడుప్పల్ పరిధిలోని తిరుమల మెడోస్, లక్ష్మీగణపతి, హేమానగర్ కాలనీల 22ఏ బాధితులతో ఆదివారం నిర్వహించిన సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. బోడుప్పల్‌లోనే దాదాపు 2 వేల మంది బాధితులు ఉన్నారని, ప్రభుత్వ తప్పిదానికి వారిని మీసేవ, తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిప్పడం సరికాదన్నారు. దశాబ్దాలుగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్న ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చడంతో ప్రజలు వాటిని అమ్ముకోలేక, రుణాలు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

**‘దరఖాస్తులెందుకు.. మీరే తొలగించండి’**

“ప్రజలు తప్పు చేయలేదు. ప్రభుత్వమే వారి ఆస్తులను 22ఏలో చేర్చింది. అలాంటప్పుడు సరిదిద్దుకునేందుకు బాధితులే దరఖాస్తులు చేసుకోవాలనడం ఏంటి?” అని హరీశ్‌రావు ప్రశ్నించారు. పట్టా ఆస్తులను గుర్తించి ప్రభుత్వమే స్వయంగా నిషేధిత జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించాల్సిన పూర్తి బాధ్యత రెవెన్యూ శాఖపైనే ఉందన్నారు. భూభారతి పోర్టల్‌లో 22ఏ నిషేధిత భూముల జాబితాలు, హైదరాబాద్‌కు సంబంధించిన వివరాలు కనిపించకుండా పోవడంపైనా ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. జాబితాలను ఎందుకు తొలగించారో మంత్రి పొంగులేటి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**‘లేదంటే సభ స్తంభింపజేస్తాం’**

సెప్టెంబరు మొదటి వారంలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లోగా 22ఏ సమస్యకు పరిష్కారం చూపాలని హరీశ్‌రావు స్పష్టం చేశారు. అప్పటికీ బాధితులకు న్యాయం జరగకపోతే అసెంబ్లీని స్తంభింపజేస్తామని హెచ్చరించారు. అవసరమైతే సచివాలయాన్ని ముట్టడించి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని పేర్కొన్నారు.

# 420 హామీలు.. వెయ్యి రోజుల లెక్క!

(మొదటిపేజీ తరువాయి)

విడివిడిగా పొందుపరుస్తూ ‘బాకీ కార్డులు‘ రూపొందించాలని కేటీఆర్ సూచించారు. నెలవారీ ఆర్థిక సాయం సహా ఆయా పథకాల కింద ఇప్పటివరకు లబ్ధిదారులకు ఎంత అందాల్సి ఉంది? ఎంత పెండింగ్‌లో ఉంది? అనే వివరాలను లెక్కలతో ప్రజలకు వివరించాలన్నారు. గ్రామగ్రామాన, ఇంటింటికీ వెళ్లి ఈ కార్డులను అందించాలని చెప్పారు.

**విద్యార్థుల వద్దకు ఫీజు బకాయిల అంశం**

ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద విద్యార్థులకు రూ.12 వేల కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని కేటీఆర్ ఆరోపించారు. కళాశాలలకు వెళ్లి విద్యార్థులు, తల్లిదండ్రులకు ఈ విషయాన్ని వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఉద్యోగాల కల్పనలో యువతకు ఇచ్చిన హామీలపైనా ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు. నిరసనలను కేవలం ఎన్నికల హామీలకే పరిమితం చేయకుండా పాలనా వైఫల్యాలు, అవినీతి ఆరోపణలు, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సైతం ప్రధానంగా ప్రస్తావించాలని కేటీఆర్ సూచించారు. సెప్టెంబరు 2నుంచి చేపట్టే వారం రోజుల కార్యక్రమాలను గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు విస్తృతంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# “తెలంగాణ ఎదుగుదలకు వారధులు కండి!”

(మొదటిపేజీ తరువాయి)

ముచ్చటించారు. తెలంగాణలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలు, పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. తెలంగాణను ప్రపంచస్థాయి పెట్టుబడులకు గమ్యస్థానంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని సీఎం వివరించారు. విదేశాల్లో స్థిరపడిన తెలుగువారు తమ పరిచయాలు, అనుభవాన్ని రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగించాలని కోరారు. అంతర్జాతీయ సంస్థలు, పెట్టుబడిదారులను తెలంగాణ వైపు ఆకర్షించడంలో చొరవ చూపాలన్నారు. ‘తెలంగాణ రైజింగ్’ లక్ష్యాలను ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేయాలని, రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు, అవకాశాలు వచ్చేలా వారధులుగా నిలవాలని ప్రవాసులకు రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో గడల శ్రీనివాసరావు

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించింది. ప్రస్తుతం ఆయన జనసేన రాష్ట్ర నాయకుడిగా, అధికార ప్రతినిధిగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ సమన్వయకర్తగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గతంలో వైద్య ఆరోగ్యశాఖలో ఉన్నతస్థాయిలో పనిచేసిన ఆయనకు వైద్య రంగంలో సేవలందించిన అనుభవం ఉంది. జనసేన జాతీయ కార్యదర్శి రామ్ తాళ్లూరి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్‌గౌడ్.. గడల శ్రీనివాసరావు పేరును పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కు ప్రతిపాదించారు. ఆయన అభ్యర్థిత్వానికి పవన్ కల్యాణ్ సుముఖత వ్యక్తం చేయడంతో పార్టీ ముందస్తుగా పేరును ప్రకటించినట్లు జనసేన వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా గడల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పట్టభద్రులు, ఉద్యోగులు, నిరుద్యోగ యువత, విద్యావంతులు, మేధావులు ఎదుర్కొంటున్న సమస్యలను శాసనమండలిలో బలంగా వినిపిస్తానన్నారు. వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. మూడు ఉమ్మడి జిల్లాల పట్టభద్రులు తనకు ఆశీస్సులు అందించాలని కోరారు. తనపై నమ్మకంతో అభ్యర్థిగా ప్రకటించిన పవన్ కల్యాణ్, రామ్ తాళ్లూరి, శంకర్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం-నల్లగొండ-వరంగల్ పట్టభద్రుల మద్దతుతో ఎమ్మెల్సీ స్థానాన్ని గెలుచుకుని తెలంగాణలో జనసేన సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు.

# ‘అవని’కి రూల్స్ వర్తించవా?

హనుమకొండ, ఆగస్టు 23 (మన విశ్వం): ఒకచోట కళాశాలకు అనుమతి తీసుకుంటే.. మరోచోట అదే అనుమతిని అడ్డుపెట్టుకుని తరగతులు నిర్వహించవచ్చా? మహిళా కళాశాల పేరుతో అనుమతి పొంది.. వేరే ప్రాంతంలో ‘అకాడమీ’ బోర్డు పెట్టి బాలురకు తరగతులు చెప్పొచ్చా? హన్మకొండ లో అవని కళాశాల వ్యవహారం ఇప్పుడు విద్యాశాఖ పర్యవేక్షణ కే పరీక్షగా మారింది. భీమారంలో మహిళా కళాశాలగా కొనసాగుతున్న అవని.. కాకతీయనగర్‌లో ‘అకాడమీ’ పేరుతో బాలురకు తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కేంద్రానికి విద్యాశాఖ నుంచి ప్రత్యేక అనుమతి ఉందా? విద్యార్థుల ప్రవేశాలు ఏ కళాశాల పేరిట జరుగుతున్నాయి? రికార్డుల్లో వారు ఎక్కడ చదువుతున్నట్లు చూపుతున్నారు? పరీక్షలకు ఏ కళాశాల నుంచి పంపుతున్నారు? అనే ప్రశ్నలకు స్పష్టత రావాల్సి ఉంది.

**అకాడమీ బోర్డు పెడితే నిబంధనలు మారిపోతాయా?**

## ఒక అనుమతి.. రెండు చోట్ల దందా?

కళాశాల నిర్వహణకు వర్తించే నిబంధనలను తప్పించుకునేందుకే ‘అకాడమీ’ పేరును ఉపయోగిస్తున్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాకతీయనగర్‌లో జరుగుతున్న కార్యకలాపాలు కేవలం కోచింగ్‌కే పరిమితమా? లేక రెగ్యులర్ ఇంటర్ విద్యార్థులకు అక్కడే తరగతులు నిర్వహిస్తున్నారా? అన్నది అధికారులు తనిఖీ చేస్తే తేలిపోతుంది.

**డీఐఈవోకు కనిపించడం లేదా?**

జిల్లాలో ప్రైవేటు కళాశాలలపై నిఘా పెట్టాల్సిన విద్యాశాఖకు ఈ వ్యవహారం తెలియదా? తెలిసినా ఎందుకు చర్యలు లేవు? తనిఖీలు జరిగాయా? జరిగితే అధికారులు ఏం గుర్తించారు? ఉల్లంఘనలు లేవంటే ఆ విషయాన్ని బహిరంగంగా చెప్పడానికి వెనుకాడటమెందుకు? అనే ప్రశ్నలు విద్యావర్గాల నుంచి వినిపిస్తున్నాయి.




మరోవైపు ‘ అన్ని కళాశాలలు ఇలాగే నడుస్తున్నాయి ‘ అన్న తరహాలో అవని యాజమాన్యం సమర్థించుకుంటోందనే ప్రచారం మరిన్ని ప్రశ్నలకు దారితీస్తోంది.

**మౌనం వెనుక మర్మమేంటి?**

అవని వ్యవహారంపై అధికారుల మౌనం కొనసాగుతుండటంతో ‘ మామూళ్ల ‘ ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. వాటిలో నిజానిజాలు తేలాల్సి ఉన్నప్పటికీ.. అధికారులు స్పందించకపోవడం అనుమానాలకు మరింత ఆస్కారం కల్పిస్తోంది. ఆరోపణలకు తెరదించాలంటే భీమారం, కాకతీయనగర్ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అనుమతులు, విద్యార్థుల అడ్మిషన్లు, హాజరు రికార్డులు, తరగతుల నిర్వహణపై సమగ్ర విచారణ చేపట్టాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. అవనికి నిబంధనల ప్రకారమే అనుమతులుంటే అధికారులు వాటిని వెల్లడించాలి. అనుమతులు లేకుండా తరగతులు సాగుతుంటే చర్యలు తీసుకోవాలి. రెండూ చేయకుండా మౌనంగా ఉంటే మాత్రం.. అవనికి రూల్స్ వర్తించవా?’ అన్న ప్రశ్నకు విద్యాశాఖే బలం చేకూర్చినట్లవుతుంది.

ఇతర కళాశాలలు తప్పు చేస్తే అది తమకూ అనుమతిగా మారుతుందా? నిబంధనలు అందరికీ ఒకటే కాదా? అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# డీఈవో ఆఫీసులో ‘ఆపరేటర్’ రాజ్యం?

(మొదటిపేజీ తరువాయి)

కొందరు హెచ్ఎంల నుంచి డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలున్నాయి. సమగ్ర శిక్షలో కొత్తగా చేరిన ఒప్పంద ఉపాధ్యాయుల జీతాల పేరోళ్లకూ డబ్బులు వసూలు చేశారన్న ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. అసలు పేరోళ్లు, బిల్లుల ప్రక్రియలో ఆయన అధికారిక పాత్ర ఏమిటన్నది తేలాల్సి ఉంది. కేజీబీవీ, మోడల్ స్కూళ్లలో ఉండాల్సిన ఫర్నిచర్, ల్యాబ్ సామగ్రిలో కొంత ఆయన ఇంట్లో ఉందని, సంబంధిత వోచర్లను సైతం స్వయంగా రూపొందించారనే ఆరోపణలు ఉన్నాయి. 2024-26 ఆడిట్ సమయంలో ‘ఆడిట్ వారికి ఇవ్వాలి’ అంటూ ఆయా పాఠశాలల నుంచి డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలూ రావడం కలకలం రేపుతోంది. ఇక డీఈవో కార్యాలయంలో గదులు సీసీ కెమెరాల నిఘాలో ఉండగా సదరు ఆపరేటర్ పనిచేసే ప్రాంతంలో మాత్రం కెమెరా లేదన్న ఆరోపణ అనుమానాలకు తావిస్తోంది. అక్కడే కెమెరా ఎందుకు లేదు? ఎవరి నిర్ణయంతో ఏర్పాటు చేయలేదు? అన్న ప్రశ్నలకు సమాధానం రావాల్సి ఉంది. భీమదేవరపల్లికి చెందిన ఓ సీఆర్పీ సుమారు రెండేళ్లుగా విధుల్లో లేకపోయినా లేదా సేవలు నిలిచిపోయిన పరిస్థితి ఉన్నప్పటికీ తిరిగి విధుల్లోకి తీసుకున్న తర్వాత రెండు నెలల జీతం చేయించారని, అందులో ఒక నెల జీతంపై ‘డీల్’ కుదిరిందనే ఆరోపణలు సైతం ఉన్నాయి. ఇన్ని ఆరోపణలు ఒకే ఉద్యోగి చుట్టూ తిరుగుతున్న నేపథ్యంలో ఆయనకు అప్పగించిన అధికారిక బాధ్యతలేమిటి? బిల్లులు, పేరోళ్లు, ఆడిట్ వ్యవహారాల్లో ఆయన ప్రమేయమెంత? ఆయన వెనుక ఎవరైనా అండగా ఉన్నారా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఆరోపణలను వాస్తవాలుగా నిర్ధారించకుండా సదరు వ్యక్తి వివరణనూ తీసుకుని, బిల్లులు, పేరోళ్లు, వోచర్లు, స్టాక్ రిజిస్టర్లు, చెల్లింపుల రికార్డులపై సమగ్ర విచారణ జరిపితే అసలు నిజం బయటపడనుంది.

# సూపర్ స్మార్ట్ సిటీగా నల్గొండ

**- మౌలిక వసతుల అభివృద్ధికి భారీ ప్రణాళికలు**
**24 గంటల తాగునీటి సరఫరాకు చర్యలు**
**- ఎస్ఎల్‌బీసీ పనుల వేగవంతంపై దృష్టి**
**- నగరాభివృద్ధికి వేల కోట్ల పెట్టుబడులు: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



**నల్గొండ, ఆగస్టు 23 (మన విశ్వం):** నల్గొండను సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి కోసం భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులను అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం నల్గొండ క్లబ్‌లో రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించిన అదనపు గదులు, సమావేశ మందిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నల్గొండ పట్టణ ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించేందుకు రూ.125 కోట్ల అంచనా వ్యయంతో ప్రత్యేక పనులు చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. వచ్చే ఆరు నెలల్లో ఈ పనులను పూర్తి చేసి పట్టణానికి 24 గంటల తాగునీటి సరఫరా అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గం పూర్తి చేయడం ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యాల్లో ఒకటని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు అవసరమైన నిధులను సమీకరించి, సాగునీటి శాఖ సహకారంతో పనులను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. 2028 ఆగస్టు నాటికి ఎస్-ఎల్‌బీసీ పనులను పూర్తిచేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రాజెక్టు వ్యయం రూ.2,000 కోట్ల నుంచి రూ.5,000 కోట్లకు పెరిగినప్పటికీ పనుల్లో గణనీయమైన పురోగతి సాధించామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో సాగునీటి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేస్తున్నట్లు వెల్లడించారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని నీటి వనరుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.

నల్గొండ పట్టణ అభివృద్ధిలో భాగంగా రూ.900 కోట్ల వ్యయంతో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం కొనసాగుతోందని మంత్రి పేర్కొన్నారు. ట్రాఫిక్ రద్దీ తగ్గించడంతో పాటు నగరాన్ని ఆధునికంగా తీర్చిదిద్దేందుకు రహదారి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ప్రస్తుతం దాదాపు రూ.1,400 కోట్ల విలువైన అభివృద్ధి పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని వివరించారు. అదనంగా రూ.300 కోట్ల వ్యయంతో భూగర్భ మురుగునీటి వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డబుల్ రోడ్ల నిర్మాణం చేపట్టి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించనున్నట్లు చెప్పారు. సమగ్ర ప్రణాళికతో నల్గొండను ఆధునిక, సుందర, సౌకర్యవంతమైన నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.

# కొలెస్ట్రాల్ ం గుండెపోటు ం మెదడు
# ఆరోగ్యానికి ఇంటి చిట్కా, మన ఇంట్లో ఉండే అవిసె గింజలు చాలు!



ప్రస్తుత రోజుల్లో లైఫ్‌స్టైల్, ఒత్తిడి, అనారోగ్య ఆహార అలవాట్ల కారణంగా స్ట్రోక్, గుండెపోటు కేసులు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మన గుండె, మెదడు, రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. అందుకే మనం తీసుకునే ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. మన డైట్‌లో అవిసె గింజలు తరచు చేర్చుకుంటే గుండె, మెదడు ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని, స్ట్రోక్, గుండె సమస్యల ముప్పు తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. అదెలాగో ఈ స్టోరీలో తెలుసుకుందాం..మన వంటింట్లో సాధారణంగా కనిపించే కొన్ని చిన్న గింజల్లోనే ఎన్నో పోషకాలు దాగి ఉంటాయి. అలాంటి వాటిలో అవిసెగింజలు ఒకటి. ఈ చూడటానికి చిన్నగా ఉన్నా వీటిలో మొక్కల నుంచి లభించే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ‌‌‌ూూూ, ఫైబర్, లిగ్నాన్స్, ఫైబర్, ప్రోటీన్, లిగ్నాన్స్, మాంగనీస్, థయామిన్, మెగ్నీషియం వంటి పోషకాలు ఉంటాయి. వీటిని రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుందని చీూవీ అధ్యయనం పేర్కొంది. ముఖ్యంగా కొలెస్ట్రాల్, హైపర్‌టెన్షన్ వంటి అంశాలు గుండె ఆరోగ్యంతో స్ట్రోక్ ముప్పును పెంచుతాయి. కొన్ని పరిశోధనల్లో అవిసెగింజలు రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను కంట్రోల్ చేయగలవని కొన్ని పరిశోధనలు చూచిస్తున్నాయి. మరి అవిసెగింజల్లో ఉండే పోషకాలు గుండె, మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఎలా సహాయపడతాయో ఈ స్టోరీలో చూద్దాం..'హైదరాబాద్‌కు వస్తున్నా, వచ్చాక అన్నీ మాట్లాడుతా'.. అమెరికా టూర్ రద్దుపై రేవంత్ సంచలన ట్వీట్‌చీఖీుం: మ్యూచువల్ ఫండ్స్‌లో ఒకేసారి 6 కొత్త పథకాలు.. ×జ×జ× నుంచే 3 లైఫ్ సైకిల్ ఫండ్లు.. సబ్‌స్క్రిప్షన్ తేదీలు ఇవే!ఐశ్వర్య రాజేష్ స్టన్నింగ్ లుక్స్.. బ్లాక్ డ్రెస్‌లో మెస్మరైజ్ చేసిన రుక్మిణి వసంత్.. శారీలో మెరిసిన శ్రీనిధి శెట్టి, ఆషికా రంగనాథ్‌బంగాళాఖాతంలో అల్పపీడనం.. ఉత్తరాంధ్రకు భారీ వర్ష సూచన..

శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగితే గుండె జబ్బులు ముప్పు పెరుగుతుంది. అవిసె గింజల్లోని ఫైబర్ శరీరంలోని కొలెస్ట్రాల్‌ను కరిగిస్తుంది. ఫైబర్ జీర్ణవ్యవస్థలో బైల్ యాసిడ్, కొలెస్ట్రాల్‌తో లింక్‌ను ఏర్పరుస్తుంది. ఫైబర్ శరీరం నుంచి కొలెస్ట్రాల్‌ను తొలగించడానికి సహాయపడుతుంది. జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్‌లో ప్రచురించిన ఈ అధ్యయనం ప్రకారం, రోజూ అవిసె గింజలను తీసుకోవడం వల్ల ాణూ కొలెస్ట్రాల్‌ను 15% వరకు తగ్గించవచ్చు. బీపీని కంట్రోల్‌లో ఉంచడానికి అవిసె గింజలు ఎంతో సహాయపడతాయి. ది ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ యాంజియాలజీలో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, అవిసె గింజలను తీసుకోవడం వల్ల సిస్టోలిక్, డయాస్టోలిక్ బీపీ రెండూ గణనీయంగా తగ్గుతాయి. అవిశ గింజల్లో అధికంగా ఉండే లిగ్నాన్ కంటెంట్ ధమనుల పనితీరును మెరుగుపరుస్తాయి, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి బీపీని కంట్రోల్‌లో ఉంచుతాయి.

జర్నల్ ఆఫ్ కార్డియోవాస్కులర్ ఫార్మకాలజీలో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం అవిసె గింజలు, దానిలోని పోషకాలు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. అవిసె గింజలలోని ఒమేగా-3 కంటెంట్ ధమనులలో కొవ్వు పేరుకుపోవడాన్ని, అథెరోస్క్లెరోసిస్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. దీనివల్ల, గుండెపోటు, పక్షవాతం వచ్చే ప్రమాదం తగ్గుతుంది. అవిసె గింజలలో లిగ్నాన్స్, ఒమేగా-3లు రక్తనాళాల పనితీరును మెరుగుపరుస్తాయి. రక్త ప్రసరణను ప్రోత్సహించి, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. అవిసెగింజల్లో లిగ్నాన్స్ అనే సహజ వృక్ష సమ్మేళనాలు, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు ఉంటాయి. ఇవి శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అవిసెగింజల్లోని ఫైబర్ కూడా కొలెస్ట్రాల్, గుండె-రక్తనాళాల ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ఆరోగ్యకరమైన రక్తనాళాలు మెదడుకు సరైన రక్తప్రసరణకు చాలా ముఖ్యం. అవిసె గింజలు మన డైట్‌లో చేర్చుకుంటే స్ట్రోక్ ముప్పు తగ్గుతుంది. అవిసెగింజలను పొడి చేసి పెరుగు, ఓట్స్, సలాడ్లు, పప్పులు లేదా ఇతర ఆహారాల్లో కలిపి తీసుకోవచ్చు. ఎక్కువ మోతాదులో తీసుకుంటే గ్యాస్, కడుపు ఉబ్బరం, విరేచనాలు వంటి సమస్యలు రావచ్చు. అందువల్ల చిన్న పరిమాణంతో ప్రారంభించడం మంచిది. పచ్చి అవిసెగింజలను తినకూడదని సూచిస్తోంది. అందుకే వీటిని తినేముందు కొంచెం వేయించి తీసుకోవడం మంచిది. ముఖ్య గమనిక: ఈ కథనంలోని సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. కొన్ని అధ్యయనాలు, కొందరు నిపుణులు పేర్కొన్న అంశాల ఆధారంగా తెలియజేశాము. వీటిని పాటించే ముందు నిపుణుల సలహా తీసుకోండి. అలాగే వీటిని ఎంత వరకు పాటించాలనేది, విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం. సమయం తెలుగు వీటిని ధృవీకరించడం లేదు.

# అనాథలైన చిన్నారులకు దాతల చేయూత

**- రూ.55,049 ఆర్థిక సాయం.. 50 కిలోల బియ్యం అందజేత**
**- హాసిని పేరిట పోస్టాఫీసులో రూ.50 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్**
**- వాట్సాప్ ద్వారా సాయం సమీకరించిన పులి రాజశేఖర్‌కు అభినందనలు**




**సంగెం, ఆగస్టు 23(మన విశ్వం):** తల్లిదండ్రులను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న ఇద్దరు చిన్నారులకు దాతలు అండగా నిలిచారు. సంగెం ప్రాంతానికి చెందిన కత్తి అనూష ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. అంతకుముందే ఆమె భర్త కూడా మృతి చెందడంతో వారి పిల్లలు హాసిని, శివసాయి తల్లిదండ్రుల ప్రేమకు దూరమయ్యారు. వారి పరిస్థితిని చూసి చలించిన సామాజిక సేవకుడు పులి రాజశేఖర్ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలని వాట్సాప్, స్టేటస్ ద్వారా దాతలకు విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన పలువురు 'మేము సైతం' అంటూ చేయూతనందించారు. మొత్తం రూ. 55,049 తో పాటు 50కిలోల బియ్యం సమకూరింది.

సేకరించిన మొత్తంలో రూ. 50 వేలను హాసిని పేరిట సంగెం పోస్టాఫిసులో ఫిక్స్డ డిపాజిట్ చేశారు. మిగిలిన రూ. 5,049 ను హాసిని, శివాసాయి కి అందజేశారు. చిన్నారుల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా చొరవ చూపిన పులి రాజశేఖర్‌ను పలువురు అభినందించారు.

కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పేర్ల లలిత రమేష్, ఉప సర్పంచ్ ఆగపాటి రాజు, సొసైటీ మాజీ ఛైర్మన్ కోడూరు సదయ్య, సొసైటీ డైరెక్టర్ పులి వీరస్వామి, కత్తెరపల్లి సాగర్, మెట్టిపల్లి సునీల్, కోడూరి సంపత్, రఘు, రాయపురం అనిల్, ఎడ్ల వినోద్, ఆగపాటి రామకృష్ణ, నాలం సూరయ్య, పులి వీరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నుంచి కోలుకున్న తరువాత కనిపించే సమస్యలు ఇవే.. నిపుణులు ఏం చెబుతున్నారంటే..?

హెచ్1ఎన్1 వంటి ఫ్లూ నుంచి కోలుకున్న తర్వాత జ్వరం, దగ్గు, ఒంటి నొప్పులు తగ్గిపోయినా కొందరిలో అలసట, ఏకాగ్రత లోపం, విషయాలను గుర్తు చేసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు కొంతకాలం కొనసాగుతాయి. దీనినే సాధారణంగా బ్రెయిన్ ఫాగ్ గా పేర్కొంటారు. ఆలోచన నెమ్మదించడం, సమాచారాన్ని అర్థం చేసుకోవడానికి ఎక్కువ సమయం పట్టడం, ఏకాగ్రత నిలబెట్టుకోలేకపోవడం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. ఈ సమస్య సాధారణంగా తాత్కాలికమేనని, శరీరం పూర్తిగా కోలుకున్న కొద్దీ తగ్గే అవకాశం ఉందని నిపుణుల అభిప్రాయం. హెచ్1ఎన్1 ఇన్ఫెక్షన్ సమయంలో వైరస్‌తో పోరాడేందుకు శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ చురుకుగా పనిచేస్తుంది. ఈ ప్రక్రియలో విడుదలయ్యే ఇన్‌ఫ్లమేటరీ రసాయనాలు కొంతకాలం మెదడు సాధారణ పనితీరుపై ప్రభావం చూపిస్తాయి. దీంతో ఇన్ఫెక్షన్ తగ్గిపోయిన తర్వాత కూడా అలసట, ఆలోచన నెమ్మదించడం, ఏకాగ్రత తగ్గడం లేదా విషయాలను గుర్తు చేసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయి. తీవ్రమైన హెచ్1ఎన్1 ఇన్ఫెక్షన్‌లో శరీరంలో ఎక్కువ వాపు, ఆక్సిజన్ స్థాయిలు తగ్గడం లేదా ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితి ఏర్పడితే ఈ సమస్యలు మరింత స్పష్టంగా కనిపించే అవకాశం ఉంటుంది.కారణాలేంటి..అయితే బ్రెయిన్ ఫాగ్‌కు ఇన్‌ఫ్లమేషన్ ఒక్కటే కారణం కాదు. అనారోగ్య సమయంలో సరిగ్గా నిద్రపట్టకపోవడం కూడా ఏకాగ్రత, జ్ఞాపకశక్తిపై ప్రభావం చూపుతుంది. జ్వరం, నిరంతర దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, రోజువారీ జీవనశైలిలో మార్పుల కారణంగా ప్రశాంతమైన నిద్రకు అంతరాయం కలుగుతుంది. ఇన్ఫెక్షన్ తగ్గిన తర్వాత కూడా శరీరం కోల్పోయిన శక్తిని తిరిగి పొందేందుకు కొంత సమయం పడుతుంది. ఈ సమయంలో కొనసాగే అలసట వల్ల మానసికంగా ఎక్కువ శ్రమ అవసరమయ్యే పనులు చేయడం కష్టంగా అనిపిస్తాయి.




అనారోగ్య సమయంలో తగినంత నీరు తాగకపోవడం కూడా ఈ సమస్యను పెంచుతుంది. జ్వరం, చెమటలు పట్టడం, ఆకలి తగ్గడం, కొందరిలో వాంతులు వంటి కారణాలతో శరీరంలో నీరు తగ్గిపోయే అవకాశం ఉంటుంది. డీహైడ్రేషన్ వల్ల బలహీనత, అలసట, ఏకాగ్రత లోపం మరింత ఎక్కువ అవుతుంది. అందుకే ఫ్లూ నుంచి కోలుకునే సమయంలో తగినంత ద్రవాలు తీసుకోవడం ముఖ్యం. అదేవిధంగా అనారోగ్య సమయంలో సరైన పోషకాహారం తీసుకోకపోయినా శరీరానికి అవసరమైన శక్తి అందదు. ఫలితంగా సాధారణ శారీరక, మానసిక పనితీరుకు తిరిగి రావడానికి ఎక్కువ సమయం పడుతుంది. కాబట్టి కోలుకునే సమయంలో సమతుల్య ఆహారం తీసుకోవడం కూడా ముఖ్యం. అనారోగ్య సమయంలో ఉపయోగించే కొన్ని మందులు కూడా తాత్కాలికంగా నిద్రమత్తును కలిగిస్తాయి. దీంతో వ్యక్తికి మానసికంగా నెమ్మదిగా ఉన్నట్లు లేదా ఏకాగ్రత తగ్గినట్లు అనిపిస్తుంది.

మెదడు నష్టం జరిగినట్లా..ఫ్లూ తర్వాత బ్రెయిన్ ఫాగ్ కనిపించిందంటే తప్పనిసరిగా మెదడుకు శాశ్వత నష్టం జరిగిందని అర్థం కాదు. చాలా మందిలో శరీరం ఇన్ఫెక్షన్ నుంచి పూర్తిగా కోలుకున్న కొద్దీ జ్ఞాపకశక్తి, ఏకాగ్రతకు సంబంధించిన సమస్యలు క్రమంగా తగ్గుతాయి. ముఖ్యంగా పోస్ట్-వైరల్ అలసటతోపాటు కనిపించే తాత్కాలిక మానసిక మందగింపు సాధారణంగా నాడీ వ్యవస్థకు శాశ్వత నష్టం జరిగిందని సూచించదు. కోలుకునే సమయంలో తగినంత నిద్ర, నీరు, సమతుల్య ఆహారం తీసుకోవడం, శారీరక కార్యకలాపాలను క్రమంగా పెంచుకోవడం ఉపయోగపడతాయి. అలసట కొనసాగుతున్నప్పుడు ఎక్కువ శారీరక లేదా మానసిక శ్రమ చేయకుండా మధ్యలో చిన్న విరామాలు తీసుకోవడం, ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోవడానికి ప్రయత్నించడం కూడా సహాయపడతయి. అయితే బ్రెయిన్ ఫాగ్ లక్షణాలు ఎక్కువకాలం కొనసాగినా లేదా క్రమంగా తీవ్రమవుతున్నా వాటిని కేవలం ఫ్లూ తర్వాత వచ్చే అలసటగా భావించకూడదు. అరుదైన సందర్భాల్లో ఇన్‌ఫ్లుయెంజాతో తీవ్రమైన నాడీ సంబంధిత సమస్యలు కూడా వస్తాయి.వైద్య సహాయం ఎప్పుడు అవసరం..గందరగోళం, మాట్లాడటంలో ఇబ్బంది, తీవ్రమైన తలనొప్పి, మూర్ఛలు, స్పృహ కోల్పోవడం, అసాధారణ ప్రవర్తన, చేతి లేదా కాలు బలహీనపడటం, స్పృహలో గణనీయమైన మార్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి. బ్రెయిన్ ఫాగ్ ఎంతకాలం ఉంటుందో అందరికీ ఒకే విధంగా ఉండదు. కొందరిలో కొన్ని రోజుల్లోనే జ్ఞాపకశక్తి, ఏకాగ్రత సాధారణ స్థితికి వస్తాయి. మరికొందరిలో, ముఖ్యంగా తీవ్రమైన ఇన్ఫెక్షన్ వచ్చినప్పుడు, అలసట, మానసిక మందగింపు కొన్ని వారాల పాటు కొనసాగుతాయి. జ్ఞాపకశక్తి లేదా ఏకాగ్రత సమస్యలు కొన్ని వారాలపాటు తగ్గకుండా కొనసాగితే, రోజువారీ పనులు లేదా ఉద్యోగంపై ప్రభావం చూపితే, లేదా క్రమంగా మరింత తీవ్రమవుతుంటే వైద్యులను సంప్రదించడం అవసరం. పరీక్షల ద్వారా ఇది సాధారణ కోలుకునే ప్రక్రియలో భాగమా, లేక మరేదైనా కారణం ఉందా అనేది తెలుసుకోవడం ముఖ్యం.

# ఉడకబెట్టిన మొక్కజొన్న లేదా కాల్చిన కంకి, ఆరోగ్యానికి ఏది ఎక్కువ మేలు చేస్తుందో తెలుసా?

మొక్కజొన్న ఈ సీజన్‌లో ఎక్కువగా లభిస్తుంది. మొక్కజొన్నలో ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో పోషకాలు ఉన్నాయి. మొక్కజొన్నలో లూటిన్, జియాక్సంతిన్ వంటి కెరోటినాయిడ్లు ఉంటాయి. ఇవి వయసు పెరిగే కొద్దీ వచ్చే కంటి శుక్లాలు దృష్టి లోపాలను నివారిస్తాయి. ఇందులో ఉండే ఫైబర్ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సాయపడుతుంది. అలాగే పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రణలో ఉంచుతాయి.వర్షాకాలంలో మొక్కజొన్నకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. రోడ్ల మీద ఉడకబెట్టిన లేదా కాల్చిన కంకిని చాలా మంది కొని తింటుంటారు. పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరు మొక్కజొన్నను బాగా ఆస్వాదిస్తారు. మొక్కజొన్నలో పీచుపదార్థం (ఫైబర్), ప్రొటీన్, బి-విటమిన్లు, ఖనిజాలు, కంటి ఆరోగ్యానికి మేలు చేసే లూటిన్, జియాక్సంతిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.అయితే ఇది పిండిపదార్థం (కార్బోహైడ్రేట్లు) ఎక్కువగా ఉండే ఆహారం కాబట్టి, దీన్ని ఎలా వండుతున్నారు, ఏ పదార్థాలు జోడించి తింటున్నారు అనే దానిపైనే దీని ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. ఇక, చాలా మందికి ఓ సందేహం ఉంటుంది. ఉడకబెట్టిన లేదా కాల్చిన కంకి ఈ రెండింటిలో ఏది ఆరోగ్యానికి మేలు చేస్తుంది? దీనిపై ఫుల్ క్లారిటీ ఇచ్చారు డాక్టర్ సుజాత స్టీఫెన్(చీఫ్ డైటీషియన్, యశోద హాస్పిటల్స్, హైదరాబాద్). ఆ పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. ఉడకబెట్టిన మొక్కజొన్న: దీనిలో నూనె లేదా వెన్న వాడాల్సిన అవసరం




ఉండదు. జీర్ణవ్యవస్థ సున్నితంగా ఉండే వారికి ఇది తేలికగా జీర్ణమవుతుంది. కాల్చిన మొక్కజొన్న: నూనె, బటర్ లేకుండా డ్రై రోస్ట్ చేయడం మంచిది. అయితే, మరీ నల్లగా మాడిపోయేంత వరకు కాల్చకూడదు. జీర్ణక్రియ సమస్యలు: మొక్కజొన్న గింజల పైపొర పూర్తిగా జీర్ణం కాకపోవడం వల్ల కొందరిలో గ్యాస్ లేదా కడుపు ఉబ్బరం రావచ్చు. జీర్ణ సమస్యలు ఉన్నవారు బాగా ఉడికించిన మొక్కజొన్నను తక్కువ మోతాదులో తీసుకోవాలి. అధిక ఉప్పు: రక్తపోటు (బీపీ) సమస్య ఉన్నవారు ఉప్పును చాలా పరిమితంగా వాడాలి.

వెన్న (దీబ్‌వతీ): ఎక్కువ వెన్న వాడటం వల్ల శరీరంలో కొవ్వు, కేలరీలు పెరుగుతాయి.


మసాలాలు: బయట దొరికే చాట్ మసాలాలో ఉప్పు ఎక్కువగా ఉంటుంది. దానికి బదులుగా నిమ్మరసం, తక్కువ ఉప్పు కలిపిన సహజ సుగంధ ద్రవ్యాలు వాడటం మంచిది.

మొక్కజొన్నలో కార్బోహైడ్రేట్లు ఎక్కువ కాబట్టి ఇది రక్తంలో చక్కెర స్థాయిల్ని పెంచే అవకాశం ఉంది. దయాబెటిస్ ఉన్నవారు పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు కానీ మోతాదు ముఖ్యం.

# పొట్టలో గ్యాస్ చిక్కుకుపోవడం వల్ల గుండెల్లో నొప్పిలా అనిపిస్తోందా?

కడుపులో గ్యాస్ చిక్కుకుపోవడం వల్ల చాలా ఇబ్బందిగా ఉంటుంది. చాలా మందికి గుండెల్లో నొప్పిలా అనిపిస్తుంది. గ్యాస్ పేగు గోడలను సాగదీయడం వల్ల పొట్టలో పదునైన నొప్పి, మెలిపెట్టినట్లు లేదా గుచ్చినట్లు అనిపిస్తుంది. అసలు గ్యాస్ కడుపులో ఎందుకు చిక్కుకుపోతుంది, డాక్టర్‌ని ఎప్పుడు కలవాలి అన్న పూర్తి వివరాల్ని తెలుసుకుందాం.

ఈ రోజుల్లో చాలా మంది జీర్ణ సమస్యలతో బాధపడుతున్నారు. ముఖ్యంగా గ్యాస్ ట్రబుల్ సమస్యతో సఫర్ అవుతున్నారు. సాధారణంగా జీర్ణక్రియలో భాగంగా మన శరీరంలో గ్యాస్ ఏర్పడుతుంది. ఇది తేన్పుల ద్వారా పైకి లేదా అపానవాయువు ద్వారా కిందకు బయటకు వెళ్లిపోతుంది. కానీ కొన్నిసార్లు ఈ గ్యాస్ పేగుల మలుపుల వద్ద లేదా పొట్టలో ఇరుక్కుపోయి బయటకు రాలేకపోతుంది. దాన్నే "ట్రాప్డ్ గ్యాస్" అంటారు. కడుపు లేదా పేగుల్లో గ్యాస్ పేరుకుపోయినప్పుడు, అది



జీర్ణవ్యవస్థ గోడలను సాగదీస్తుంది పేగుల్లో ఉండే సున్నితమైన నరాల మీద ఈ ఒత్తిడి పడటం వల్ల తీవ్రమైన, మెలిపెట్టినట్లు లేదా గుచ్చినట్లు ఉండే నొప్పి వస్తుంది. కొన్నిసార్లు ఈ నొప్పి ఛాతీ, వీపు లేదా పక్కటెముకల భాగంలో కూడా ఉన్నట్లు అనిపిస్తుంది. అసలు గ్యాస్ ఎందుకు పేరుకుపోతుంది, గ్యాస్ చిక్కుకుపోయినప్పుడు నొప్పి ఎందుకు వస్తుంది? ఇలా పూర్తి వివరాల్ని డాక్టర్ అనుపమ ఎన్.కె (సీనియర్ కన్సల్టెంట్ - మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, ఆస్టర్ హాస్పిటల్, బెంగళూరు) అందించారు. మన పేగులు సాగదీతకు చాలా సున్నితంగా ప్రతిస్పందిస్తాయి. పేగుల మలుపుల వద్ద గ్యాస్ చిక్కుకుపోయి ముందుకు సాగలేనప్పుడు తాత్కాలిక ఒత్తిడి, పొట్ట ఉబ్బరం తీవ్రమవుతాయి. దీనివల్ల తేన్పులు, అపానవాయువు (గ్యాస్ పోవడం), కడుపు నిండిన భావన లేదా కడుపులో గుడగుడ శబ్దాలు రావడం జరుగుతాయి. అంతేకాకుండా మలబద్ధకం, లాక్టోస్ ఇంటాలరెన్స్ (పాలు పడకపోవడం), ఐబీఎస్ (×దీూ - ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్) వంటి సమస్యలు ఉన్నవారిలో ఈ గ్యాస్ బాధ మరింత ఎక్కువగా ఉంటుంది.

# అర్ధరాత్రి నుంచి ఆటోలు బంద్ - సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరిన మంత్రి పొన్నం

హైదరాబాద్ : అర్ధరాత్రి నుంచి ఆటోలు బంద్ చేస్తామని తెల ంగాణ ఆటో, యాప్ ఆధారిత సంఘాల జేఏసీ ప్రకటించింది. పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఆటో మీటర్ ఛార్జీలు పెంచాలని జేఏసీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. గత 30 సంవత్సరాల నుంచి సంక్షేమ బోర్డు కోసం ఆటో డ్రైవర్లు అనేక పోరాటాలు, ఉద్యమాలు చేశారని, ఇదే ఇక చివరి ఉద్యమం అని జేఏసీ నేతలు స్పష్టం చేస్తున్నారు. డిమాండ్లు ఇవే :ఆర్టీసీ యాజమా న్యానికి ఈవీ ఆటోలను ఇవ్వాలనే ప్రతిపాదనను ఉపసంహరిం చుకోవాలి. ఆటో, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. పెరిగిన పెట్రోల్, డీజీల్, గ్యాస్ నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఆటో మీటర్ ఛార్జీలు పెంచాలి. ఓలా, ఊబర్, ర్యాపిడో యాప్‌లకు బదులుగా ప్రభుత్వమే ఒక కొత్త యాప్‌ను తీసుకురావాలి. ఓలా, ఊబర్, ర్యాపిడో ద్వారా అక్రమంగా నడుస్తున్న టూవీ లర్లను నిషేదించాలి. ఆటో డ్రైవర్లకు సంవత్సరా నికి రూ. 12 వేలు ఇవ్వాలి. ఆటో డ్రైవర్లకు ఈ-ఛలాన్ల నుంచి మినహాయింపు ఇవ్వాలి హైదరాబ ాద్ నగరంలో



అక్రమంగా నడుస్తున్న ఇతర జిల్లాల ఆటోలను నిషేధించాలి వాహన సారథి పోర్టల్‌లో ఆటో డ్రైవింగ్ లైసెన్స్ కొనసాగిం చాలిరవాణా వాహనాలకు రేడియం స్టిక్కర్స్ జి.ఓ.ఎం.ఎస్ నం. 60లో ఆటోలకు మినహాయి ంచాలిఆటో కార్మికులు సమ్మె వెనక్కి తీసుకోవాలి : ఆటో కార్మికుల సమస్యలు పరి ష్కరిస్తామని, సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసు కోవాలని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయనున్నామని హామీ ఇచ్చారు. డీజిల్, పెట్రోల్ ఆట్?లను రేటిరో ఫిట్మెంట్ చేసుకోవడానికి రూ. 1.50 లక్షలు ఆర్థిక సహాయం చేయడానికి కొత్త పథకం తీసుకొస్తున్నామని పొన్నం ప్రభాకర్ వెల్లడిం చారు. 2015 తర్వాత ఆటో చార్జీలను పెంచల ేదని, పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు, వాహ నాల ధరలు, నిర్వహణ ఖర్చులను పరిగణన లోకి తీసుకొని ఆటోచార్జీల పెంపుపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కమిటీలో ఆటో కార్మికుల ప్రతినిధు లు, రవాణా శాఖ అధికారులు, సంబంధిత వర్గాలను భాగస్వామ్యం చేసి, అన్ని అంశాలపై సమగ్రంగా చర్చించి న్యాయమైన నిర్ణయం తీసుకుంటామన్నారు. సంక్షేమ బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఆటో కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కేబినెట్?లో ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నా మన్నా రు. దీనికి అవసర ్మైన విధివిధానాలను రూపొందించి బోర్డు ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించిన విధంగానే ఆటో కార్మికుల న్యాయమైన సమస్యలను కూడా పరిష్కరిస్తామన్నారు. సమ్మె ద్వారా సమస్యలు పరిష్కారం కావన్నారు. చర్చల ద్వారా సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తాను హైదరాబాద్?లో లేకపోవడం వల్ల ఆటో కార్మిక సోదరులకు హుస్నాబాద్ నుం చి చేస్తున్నా అని పేర్కొన్నారు. ఆటో కార్మికులు సమ్మెకు వెళ్లకుండా ప్రభుత్వంతో చ పరిష్కారానికి సహకరించాలని కోరారు.

# తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో జనసేన.. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా శ్రీనివాసరావు

హైదరాబాద్, ఆగస్టు 23: తెలంగాణలో రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు జనసేన పార్టీ ఇప్పటి నుంచే కసర త్తు ప్రారంభించింది. ఉమ్మడి ఖమ్మం, నల్లగొం డ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజక వర్గా నికి డాక్టర్ గడల శ్రీనివాసరావును అభ్యర్థిగా ప్రకటించింది. వచ్చే ఏడాది మార్చిలో జరగను న్న ఎన్నికలకు ఇతర పార్టీల కంటే ముందుగానే అభ్యర్థిని ప్రకటించడం ద్వారా జనసేన రాజకీయంగా ముంద డుగు వేసింది. గతంలో వైద్య, ఆరోగ్య శాఖలో ఉన్నతస్థాయి బాధ్యతలు నిర్వహించిన గడల శ్రీనివాసరావును పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయాలని పార్టీ నేతలు నేమూరి శంకర్ గౌడ్, రామ్ తాళ్లూరి జనసేన అధినేత పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. అభ్యర్థిత్వంపై పార్టీ అధిష్టా నం పలు అంశాలను పరిశీలించిన అనంతరం గడల శ్రీనివాసరావు పేరును ఖరారు చేసినట్లు జనసేన ప్రకటించింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బలమైన పోటీ ఇవ్వాలనే లక్ష్యంతో జనసేన ఇప్పటి నుంచే కార్యాచరణకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల పరిధిలోని



పట్టభద్రుల ఓటర్లను దృష్టిలో పెట్టుకుని అభ్యర్థి ఎంపికపై పార్టీ ప్రత్యేక దృష్టి సారించింది. వైద్య, ఆరోగ్య రంగంలో పనిచేసిన అనుభవం ఉన్న గడల శ్రీనివాసరావును బరిలోకి దింపడం ద్వారా పట్టభద్రులు, ఉద్యోగులు, యువతతో పాటు వివిధ వర్గాలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. ఎన్నికలకు ఇంకా సమయం ఉండగానే అభ్యర్థిని ప్రకటించడం ద్వారా ప్రచారం, ఓటర్ల నమోదు, పార్టీ శ్రేణుల సమన్వయం వంటి అంశాలపై ముందుగానే దృష్టి పెట్టే అవకాశం జనసేనకు లభించింది. పవన్ కల్యాణ్ ఆమోదంతో అభ్యర్థిత్వం ఖరారు కావడంతో ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేన పోటీపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# సంగారెడ్డి జిల్లాలో భారీ మోసం.. రూ.28 కోట్ల డిపాజిట్లతో బోర్డు తిప్పేసిన 'నైకీ ట్రేడర్స్'

సంగారెడ్డి జిల్లా, ఆగస్టు 23 : సంగారెడ్డి జిల్లాలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. గోల్డ్, సిల్వర్ వ్యాపారం పేరుతో అధిక లాభాలు ఇస్తామంటూ నమ్మించిన ఓ సంస్థ పలువురు బాధితుల నుంచి భారీగా డిపాజిట్లు సేకరించి బోర్డు తిప్పేసింది. హైదరాబాద్‌లోని 'నైకీ ట్రేడర్స్' సంస్థలో పెట్టుబడులు పెట్టిన జహీరాబాద్‌కు చెందిన సుమారు 25 మంది బాధితులు పోలీసులను ఆశ్రయించారు. బాధితులు తెలిపిన వివరాల



ప్రకారం.. గోల్డ్, సిల్వర్ వ్యాపారంలో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని సంస్థ ప్రతినిధులు నమ్మించారు. దీంతో జహీరాబాద్‌కు చెందిన పలువురు వ్యక్తులు విడతల వారీగా సంస్థలో డబ్బులు డిపాజిట్ చేశారు. అయితే కొంతకాలం తర్వాత వడ్డీతో పాటు అసలు డబ్బును కూడా తిరిగి చెల్లించకుండా సంస్థ నిర్వాహకులు తప్పించుకున్నట్లు బాధితులు ఆరోపించారు. మొత్తం డిపాజిట్ల విలువ సుమారు రూ. 28 కోట్లు ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

# ప్రభుత్వ బడుల విద్యార్థులకు యూనిఫారాల తిప్పలు

హైదరాబాద్ : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాసిరకం యూనిఫారాలు అందిస్తున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. మాట్లాడితే ప్రపంచ స్థాయి విద్యా వ్యవస్థ అనే సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కనీసం నాణ్యమైన యూనిఫారాలు ఇవ్వలేని దుస్థితిలో ఉన్నారా అని ప్రశ్నించారు. కొన్ని చోట్ల యూ నిఫారాలు అందలేదని, అందిన చోట కొలతలు సరిగ్గా లేవన్నారు. కుట్లు ఊడిపోతున్నాయని, ఉతికితే రంగులు వెలిసిపోతున్నాయని ఎద్దేవా చేశారు. రెండు జతలు ఇవ్వాల్సి ఉండగా, చాలా చోట్ల ఒక్క జత కూడా పూర్తిగా అంద లేదని ఆరోపించారు. కమీషన్ల కోసమే : రేవంత్ రెడ్డికి గుజరాత్ దళారులపై ఉన్న ప్రేమ, తెలం గాణ చేనేత కార్మికులపై లేదని మండిపడ్డారు. చేనేత కార్మికులకు ఉపాధి కల్పించేలా స్థానికం గా యూనిఫారాల తయారీకి ప్రాధాన్యత ఇవ్వాల్సింది పోయి, కమీషన్ల కోసం బడా కార్పొరేట్ సంస్థల నుంచి నాసిరకం యూనిఫా రాలు



తెప్పించి విద్యార్థులకు, చేనేత కార్మికులకు అన్యాయం చేశారు. చేనేత వద్దు అన్నదే ప్రభుత్వ వైఖరిగా మారిందా : చేనేత కార్మికులకు ఉపాధి కల్పించేలా, స్థానికంగా యూనిఫారాల తయారీకి ప్రాధాన్యత ఇవ్వకుండా కార్పొరేట్ సంస్థలకు టెండర్లు ఇచ్చారని విమర్శించారు. మఫత్‌లాల్ ముద్దు(కాంట్రాక్ట్ సంస్థ) చేనేత వద్దు అన్నదే ప్రభుత్వ వైఖరిగా మారిందా? అని ప్రశ్నించారు. ఒకవైపు చేనేత కార్మికుల ఉపాధికి గండికొట్టి, మరోవైపు విద్యార్థులకు నాసిరకం యూనిఫారాలు అందించారని విమర్శించారు. దీంతో విద్యార్థులకు కష్టం, చేనేత కార్మికులకు ఉపాధి నష్టమని, నాసిరకం యూనిఫా రాలపై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపిం చాలని డిమాండ్ చేశారు. రెండు జతల యూనిఫారాలు : తెలంగాణలోని 28వేల కు పైగా ప్రభుత్వ పాఠశాలలు, విద్యా శాఖ గురుకులాలు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీలు, సంక్షేమ గురుకులాల్లో సుమారు దాదాపుగా 27 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరికి ఏడాదికి రెండు జతల చొప్పున యూనిఫారాలను ప్రభుత్వం అందించాలి. కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. బ్రాండెడ్ దుస్తులు (యూనిఫారాలు) అందించేందుకు రూ. 678 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపింది. ప్రతీ విద్యార్థికి ఏడాదికి రెండు జతల యూనిఫారాలు, బెడ్‌షిట్లు, దుప్పట్లు, ఇవ్వాలంటే 2.97 కోట్ల మీటర్ల క్లాత్? అవసరం. గతంలో ఈ వస్త్రాన్ని స్థానిక చేనేత కార్మికుల సహకార సంఘం నుంచి కొనుగోలు చేసి పంపిణీ చేసేది. కానీ ఈసారి ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు టెండర్లు అప్పగించింది. చర్యలు తీసుకుంటారా : సహకార సంఘానికి మాత్రం 30 శాతం కొనుగోలుకు మాత్రమే ఆర్డర్లను కేటాయింది. దీనికి తోడు అడ్వాన్స్ చెల్లింపులోనూ జాప్యం జరిగినట్టు సదరు కాంట్రాక్టు సంస్థలు చెబుతున్నాయి. సహకార సంఘాలకు ముందస్తుగా డబ్బులు చెల్లించకపోయినా నాణ్యమైన యూనిఫారాలు ఇచ్చేవి. కానీ కార్పొరట్టట్ సంస్థలు సరాఫరా చేసిన యూనిఫారాలపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. మరి ఇప్పుడైన ప్రభుత్వ చేనేత సంఘాలతో యూనిఫారాలు తయారు చేయించి, సదరు కార్పొరేట్ సంస్థలపై చర్యలు దే. ఈ యూనిఫారాల విషయంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ గతంలో పెద్ద ఎత్తున ఆందోళన చేసింది. మంత్రులకు సవాళ్లు విసిరింది. అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్ వద్ద ఆరోజు హైడ్రామా నడిచిన సంగతి తెలిసిందే.

# పగలు రెక్కీ, రాత్రి చోరీలు - పార్ధీ గ్యాంగ్ ఆటకట్టించిన పోలీసులు

ఊరు కాని ఊరు నుంచి వలస వచ్చి దొరికిన చోట్ల గుడిసెలు వేసుకుని జీవిస్తుంటారు. భాష రాకపోయినా పొట్ట చేతపట్టుకుని కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తుంటారు. గుడిసెల్లో దయనీయంగా బతుకుతున్న వారిని చూస్తే ఎవరైనా జాలిపడతారు. అలా వలస వచ్చి గుడిసెల్లో జీవిస్తున్న కొందరిని ఓ నాడు పోలీసులు అరెస్ట్ చేశారు. ఓ కేసు దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాలు పరిశీలిస్తున్న వారికి ఈ కూలీలపై అనుమానం కలిగింది. నిమిషాల్లో ఏ ప్రాంతానికైనా చేరుకోగలిగే రోడ్డు సదుపాయాలు ఉన్నా వారు మాత్రం చుట్టూ మైళ్లదూరం నడిచి మరొక గ్రామానికి వెళ్లేవారు. మొదట దారులు తెలియక అలా వెళ్తున్నారేమో అనుకున్న పోలీసులు అసలు విషయం తెలిసి ఖంగుతిన్నారు. దినసరి కూలీలుగా నటిస్తూ : మహారాష్ట్రలోని షోలాపూర్, జాల్నా జిల్లాలకు చెందిన కొందరు కుటుంబంతో సహా హైదరాబాద్‌కు వలస వచ్చారు. శంకర్‌పల్లి, టోలిచౌకీ, లింగంపల్లి పరిసర ప్రాంతాల్లోని నిర్మాణంలో ఉన్న భవనాల వద్ద తాత్కాలిక గుడారాలు వేసుకుని నివసించేవారు. పొట్టకూటి కోసం కూలీ పనులు వెతుక్కుంటూ చుట్టు పక్కల ప్రాంతాలన్నీ తిరిగేవారు. అలా దొరికిన



పనిచేసుకుంటూ జీవించేవారు. కొంతకాలంగా శంకర్‌పల్లి పరిధిలో తాళాలు వేసిన ఇళ్లు, దుకాణాలే లక్ష్యంగా వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. ఈ చోరీలతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. రంగంలోకి దిగిన పోలీసులు స్థానిక సీసీకెమెరాలను జల్లెడ పట్టారు. వాటిల్లో రహదారుల గుండా కాకుండా పొలాలు, గ్రామశివారులోని ఇతర మార్గాల ద్వారా రాకపోకలు సాగిస్తున్న కొందరిని గుర్తించారు. వారిలో ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించిన పోలీసులు వాళ్లే అసలు దొంగలని నిర్ధారించారు."మహారాష్ట్ర నుంచి వచ్చి గుడిసెల్లో ఉంటూ, హైదరాబాద్?లోని వేర్వేరు ప్రాంతాల్లో తిరుగుతూ ప్రొఫెషనల్ గ్యాంగ్?లా చోరీలకు పాల్పడుతుంటారు. చోరీ చేసే ముందు రెక్కీ నిర్వహిస్తారు. ఆరుగురి ముఠాలో ఇప్పటి వరకు ఇద్దరు నిందితులు దొరికారు. మిగిలిన నలుగురు పరారీలో ఉన్నారు. వారికోసం గాలిస్తున్నాం. ఈ గ్యాంగ్?పై 11 కేసులు ఉన్నాయి" - యోగేష్ గౌతమ్, చేవెళ్ల జోన్ డీసీపీపార్ధీ ముఠా పేరుతో చోరీలు : పార్ధీ పేరుతో ముఠాగా ఏర్పడి నిందితులు దొంగతనాలు చేస్తున్నట్లు విచారణలో తేలింది. ఈ ముఠా ఆరు నెలల కాలంలో ఏకంగా 11 దొంగతనాలకు పాల్పడింది. పగటి సమయంలో ఈ ముఠాకు చెందిన మహిళలు, చిన్నారులు పరిసర గ్రామాలు, కాలనీల్లో తిరుగుతూ తాళం వేసి ఉన్న ఇళ్లు, దుకాణాలకు సంబంధించి రెక్కీ నిర్వహిస్తారు. వారు ఇచ్చిన సమాచారంతో రాత్రిళ్లు పురుషులు రంగంలోకి దిగుతారు. ఎవ్వరూ గుర్తు పట్టకుండా, ఆధారాలు చిక్కకుండా మాస్కులు, గ్లౌజులు ధరించి చోరీలకు పాల్పడతారు. కొన్నిసార్లు మోటార్ సైకిళ్లపై వచ్చి దొంగతనాలకు పాల్పడేవారని దర్యాప్తులో గుర్తించారు. ఒకరిద్దరు బయట కాపలా ఉంటే, మిగిలిన వారు ఇనుప రాడ్లతో ఇళ్ల తాళాలు, బీరువాలు పగులగొట్టి బంగారం, వెండి, నగదును దర్జాగా దోచుకునేవారు. నిందితుల కోసం గాలింపు : రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలిస్తున్నారు. ఊర్లకు వెళ్లే సమయంలో ప్రజలు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని, ఇళ్లలో ఎక్కువ మొత్తంలో నగదు, విలువైన ఆభరణాలను ఉంచవద్దని పోలీసులు సూచించారు. కాలనీలు, గ్రామాల పరిసరాల్లో అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులు కనిపిస్తే తక్షణమే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# జాతీయ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు గడువు ఈరోజుతో ముగింపు

తెలంగాణలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం అందించే 'నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్' () పథకం 2026-27 విద్యా సంవత్సరానికి దరఖాస్తుల గడువు సమీపిస్తోంది. అర్హులైన విద్యార్థులు ఆగస్టు 24వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులు 8వ



తరగతి తర్వాత చదువును మధ్యలో ఆపకుండా ప్రోత్సహించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. ఈ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులకు నెలకు రూ. 1,000 చొప్పున, ఏడాదికి మొత్తం రూ. 12,000 ఆర్థిక సహాయం అందుతుంది. ఈ సహాయం 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు, అంటే మొత్తం నాలుగేళ్ల పాటు కొనసాగుతుంది. కుటుంబ వార్షిక ఆదాయం రూ. 3.50 లక్షలకు మించని విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. విద్యార్థులు 7వ తరగతిలో కనీసం 55% మార్కులు సాధించి ఉండాలి (ఎస్సీ/ఎస్టీ విద్యార్థులకు 5% మినహాయింపు ఉంటుంది). రాత పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా విద్యార్థు లను ఎంపిక చేస్తారు. ఈ పరీక్షలో మెంటల్ ఎబిలిటీ టెస్ట్ , స్కాలాస్టిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (సాూ) ఉంటాయి. అయితే, నవోదయ, కేంద్రీయ విద్యాలయాలు, సైనిక్ స్కూళ్లు, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఈ పథకానికి అర్హులు కారు. స్కాలర్‌షిప్ కొనసాగాలంటే, విద్యార్థులు ప్రభుత్వ లేదా ఎయిడెడ్ పాఠశాలలు/కళాశాలల్లోనే చదువును కొనసాగించాల్సి ఉంటుంది.

# సెప్టెంబర్ 17న వరంగల్‌లో ఉద్యమకారుల ఓదార్పు యాత్ర

హనుమకొండ చౌరస్తా : ఉద్యమకారులను ఐక్యం చేసే క్రమంలో సెప్టెంబర్ 17న ఉద్యమకారుల ఓదార్పు యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర చైర్మన్ గుడిమళ్ల రవికుమార్ వెల్లడించారు. ఆ రోజున వరంగల్‌లోని తొలిదశ ఉద్యమకారుల జెండా నుంచి యాత్ర ప్రారంభం కానుందని, యాత్ర ను విజయవంతం చేయాలని



లుపునిచ్చారు. హనుమకొండ కాకతీయకాలనీలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన తొలిదశ ఉద్యమకారుల విస్తృతస్థాయి సమావేశం తొలిదశ ఉద్యమకారుల రాష్ట్ర కన్వీనర్ టీఎన్. స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గుడిమళ్ల రవికుమార్ మాట్లాడుతూ 1969లో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నవారితో పాటు మలిదశ ఉద్యమకారులందరికీ 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు., పెన్షన్, ఆరోగ్యకార్డు, ఫ్రీ బస్‌పాస్‌తో పాటు వారి సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్, ఉద్యమ ఉద్దీపన పథకం కింద రూ. 10 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా కన్వీనర్ దాసరి జనార్ధన్, హనుమకొండ కన్వీనర్ రామబ్రంహచారి, ఓదార్పుయాత్ర రాష్ట్ర ఇన్‌చార్జి నొడపెల్లి శ్యాంకృష్ణ, వరంగల్ జిల్లా ఇన్‌చార్జిలు చాంద్‌పాషా, బొల్లిశేటి అశోక్, చెన్నూరు నటరాజ, ఎర్ర మనోహర్, చుంచు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కొండా సురేఖపై కుట్ర చేయాల్సిన అవసరం లేదు

హైదరాబాద్, ఆగస్టు 23 : కొండా సురేఖ అంశంపై తెలంగాణ మంత్రులు వరుసగా స్పందిస్తున్నారు. ఆమె వివరణను.. నిన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తప్పుబట్టారు. తాజాగా ఈ విషయంపై మంత్రి వాకిటి శ్రీహరి స్పందించారు. కొండా సురేఖపైన కుట్ర చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఎవరు తప్పు చేసినా చర్యలు తీసుకోవాల్సిందేనని తేల్చిచెప్పారు. పార్టీకి తాను ఇబ్బంది కలిగించినా చర్యలు తీసుకోవాల్సిందేనని వ్యాఖ్యానించారు. ఎస్సీ అయినా, బీసీ అయినా చర్యలు తీసుకోవాల్సిందేనని తెలిపారు. ఆమ మాటలు పార్టీకి డ్యామేజ్ అయ్యాయి.. పార్టీకి ఎవరూ ఎక్కువ కాదని.. ఎవరూ తక్కువ కాదని మంత్రి శ్రీహరి చెప్పుకొచ్చారు. కొండ సురేఖ కూతరు మాట్లాడిన మాటలు పార్టీకి డ్యామేజ్ అయ్యాయని అన్నారు. ముందు పార్టీ తర్వాతే అందరూ అని తేల్చిచెప్పారు. పార్టీని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉందని తెలిపారు. పార్టీ లేకపోతే ఎవరూ ఉండరని అన్నారు. కాంగ్రెస్‌లో ాూ×జజ, ్రాజజ ఉందని.. ఈ పార్టీ వెనుక ఎవరూ ఉండరని చెప్పారు. కాంగ్రెస్‌లో జరిగే ఇంటర్నల్ ఇష్యూస్ ప్రతిపక్షాలకు




ఆయుధంగా మారుతున్నాయని అన్నారు. బీసీలపైనే కుట్ర జరుగుతుందనేది అబద్ధం.. ఇన్ని పథకాలు ఇచ్చిన కాంగ్రెస్‌ను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రతిపక్షాలకు ప్రభుత్వం, పార్టీ గురించి విమర్శిం చే అవకాశం ఇవ్వకుండా చూసు కొనే బాధ్యత తమపై ఉందని స్పష్టం చేశారు. చిన్నా రెడ్డికి కూడా కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ నోటీస్ ఇచ్చిందని ప్రస్తావించారు. బీసీలపైనే కుట్ర జరుగుతుందనేది అబద్ధమని అన్నారు. కొండా సురేఖపైన తమ పార్టీ ఓ నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు కలిస్తేనే కాంగ్రెస్ పార్టీ అని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

## శబరిమలలో తెలుగు స్వాముల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం



**విజయవాడ, ఆగస్టు 23:** కేరళంలోని శబరిమలలో అయ్యప్ప స్వామి వారి దర్శనం కోసం వెళ్లే తెలుగు స్వాములు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి తెలిపారు. ఆ భక్తుల సమస్యల పరిష్కారానికి తాము చిత్తశుద్ధితో పని చేస్తామన్నారు. శబరిమలలో అయ్యప్ప స్వాములు ఎదుర్కొన్న సమస్యలు.. మొత్తం హిందువులు ఎదుర్కొంటున్న సమస్య లాగా చూడాలని పేర్కొన్నారు. ఆదివారం విజయవాడలో శబరిమల యాత్రకు వెళ్లే ఏపీలోని అయ్యప్ప భక్తుల సమస్యల పరిష్కారం కోసం సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ భూమి మీద పుట్టడమే మనం చేసుకున్న అదృష్టం అని తెలిపారు. కేరళంలో భక్తులు పడుతున్న బాధలు తాను అనుభవించానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. కేరళంలో ఉన్నది మాటల ప్రభుత్వమే కానీ చేతల ప్రభుత్వం కాదని పేర్కొ న్నారు. మనం చెప్పేది వింటారు.. కానీ ఏమి చేయరని ఆ రాష్ట్ర ప్రభుత్వ తీరును ఆయన ఎండ గట్టారు. తిరుమల తిరుపతి దేవస్థానం నగదు కేవలం హైందవ కార్యక్రమాలకు మాత్రమే వినియో గించాలని తాను కోర్టుకు కూడా వెళ్లానని గుర్తు చేశారు. తిరుమలలోని శ్రీవేంకటేశ్వర స్వామి వడ్డీ కాసుల వాడే కానీ.. వడ్డీ వసూల్ చేసే వాడు కాదన్నారు. హిందూవుల సమస్యల పోరా డడానికి రాముడు అయినా కావాలి.. పరశరాముడు అయినా కావాలని పేర్కొన్నారు. హిందూ దేవాలయాల వ్యాపారాలు వాళ్లు.. హిందువులే ఉండాలని టీటీడీ మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం - ఉత్తరాంధ్రకు వర్ష సూచన

**అమరావతి :** బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురవనున్నాయి. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమ త్తమైంది. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకు ండా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. అటు వర్షాల కోసం మార్కాపురం జిల్లాలో స్థానికులు వినూత్న పూజలు నిర్వహించారు. ఉత్తరాంధ్రపై అల్ప పీడన ప్రభావం : బంగాల్ - బంగ్లాదేశ్ ను ఆనుకుని ఉన్న ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని వాతావరణ శాఖ తాజా బులెటిన్‌లో తెలిపింది. దీని ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో వాతావ రణం చల్లబడను ంది. ఆకాశం మేఘావృతమై పలుచోట్ల తేలికపా టి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన వానలు పడతాయని అధికారులు అంచనా వేశారు. అలాగే శ్రీకాకుళం, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు,



ప్రకాశం, నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలతో పాటు పోలవరం పరిసర ప్రాం తాల్లో తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. యంత్రాంగానికి మంత్రి ఆదేశాలు : వాతా వరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మంత్రి వంగలపూడి అనిత అధికా రులను అప్రమత్తం చేశారు. ఉత్తరాంధ్రలో వర్షాలు పడుతున్నందున జిల్లా యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తీరప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదు రుగాలులు వీచే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు అప్రమత్త ంగా ఉండాలని సూచించారు. సముద్రం అలజడిగా ఉండే అవకాశం ఉన్నందున మత్స్య కారులు వాతావరణ శాఖ హెచ్చరికలను పాటించాల న్నారు. ఎవరూ సముద్రంలోకి వేటకు వెళ్లరాదని హెచ్చరిం చారు. తీరప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పోలీస్, రెవెన్యూ, మత్స్య శాఖ, విపత్తుల నిర్వహణ శాఖలు పూర్తి సమన్వ యంతో పనిచేయాలని సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని మంత్రి స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట సహాయక బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశాలు జారీ చేశారు. వర్షాల కోసం 101 బిందెలతో జలాభిషేకం : ఒకవైపు అల్పపీడన ప్రభావంతో వర్షాలు కురుస్తుండగా, మరోవైపు వానలు సమృద్ధిగా పడాలని రైతులు, ప్రజలు వినూత్న పూజలు చేస్తున్నారు. మార్కాపురం జిల్లా యర్రగొండ పాలెం మండలం పిల్లికుంట శర్ధలు చాటుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ స్థానిక పోలేరమ్మ, గంగమ్మ తల్లులకు బిందెలతో నీళ్లు పోసి జలాభిషేకం చేశారు. ముఖ్యంగా గంగమ్మ తల్లికి 101 బిందెల నీళ్లతో అభిషేకం చేశారు. అనంతరం అమ్మవార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వాన దేవుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. పాడిపంటలు వృద్ధి చెంది, ప్రతి ఒక్కరూ సిరిసంపదలు, వర్ధిల్లాలని గ్రామస్థులు మొక్కుకున్నారు.

## విశాఖలో ఘనంగా 'బ్రిక్స్' సైకిల్ ర్యాలీ - పాల్గొన్న వివిధ దేశాల క్రీడా మంత్రులు, ప్రతినిధులు

**విశాఖపట్నం :** విశాఖపట్నం బీచ్ రోడ్‌లో బ్రిక్స్ సమ్మిట్‌లో భాగంగా నిర్వహించిన ఫ్రెండ్‌షిప్ సైకిల్ ర్యాలీ ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర యువజన, క్రీడా శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ, బ్రిక్స్ దేశాల క్రీడా మంత్రులు, ప్రతినిధులు, ఏపీ రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తదితరులు ఉత్సాహంగా పాల్గొని సైకిల్ తొక్కి క్రీడాకారులను, యువతను ఉత్సాహపరిచారు. ఆరోగ్యకరమైన జీవనశైలికి : ఈ సందర్భంగా బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌతాఫ్రికా దేశాలతో పాటు పలు మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా దేశాల నుంచి విచ్చేసిన క్రీడా ప్రతినిధులు, యువజన మంత్రులు పెద్ద ఎత్తున పాలుప ంచుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ, బ్రిక్స్ దేశాల మధ్య సాంకేతికత, క్రీడలు, నైపుణ్యాల భాగస్వామ్యం మరింత బలపడాలని ఆకాంక్షించారు. కాలుష్య నివా రణకు, ఆరోగ్యకరమైన జీవనశైలికి సైకిల్ ఉత్తమ



మార్గమని తెలిపారు. విశాఖ నగరంలో పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించేందుకు వచ్చే కొన్ని నెలల్లో మరిన్ని ప్రత్యేక సైకిల్ ట్రాక్‌లను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. పల్లా శ్రీనివాసరావు, జీవీఎంసీ కమిషనర్ మాట్లాడు తూ, జీవీఎంసీ కార్యాలయంలో ప్రతి సోమవా రం సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామని, అధికారులు సైతం దీన్ని విధిగా పాటిస్తున్నట్లు పేర్కొన్నారు. స్పోర్ట్స్ టూరిజం ద్వారా పెట్టుబడులు : యువజన, క్రీడల మంత్రుల సమావేశాల సందర్భంగా శనివారం విశాఖలో సాంస్కృతిక కార్యక్రమాలు, అధికారిక విందు నిర్వహించారు. ఇందులో సీఎం చంద్రబాబు పాల్గొని మాట్లాడారు. క్రీడల ద్వారా అథ్లెట్లు, కోచ్‌లు, ట్రైనర్లు, ఫిజియోథె రపిస్టులు, ఈవెంట్ మేనేజర్లు, పారిశ్రామిక వేత్తలకు ఎన్నో అవకాశాలు లభిస్తాయని సీఎం చెప్పారు. స్పోర్ట్స్ టూరిజం ద్వారా పెట్టుబడులు రావడంతో పాటు అంతర్జాతీయ ఈవెంట్ల ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందన్నారు. క్రీడలు ఆరోగ్యవంతమైన వ్యక్తులతో పాటు బలమైన ఆర్థిక వ్యవస్థను నిర్మిస్తాయని తెలిపా రు. ప్రతిభను ప్రోత్సహించే వ్యవస్థ : "ఒలింపిక్స్-2036 ప్రాజెక్టు" కింద గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే వ్యవస్థను రూపొం దిస్తున్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. ప్రతిభావంతులకు శాస్త్రీయ శిక్షణ ద్వారా 2036 ఒలింపిక్స్‌తో పాటు ఇతర అంతర్జాతీయ క్రీడా పోటీలకు సిద్ధం చేస్తామని చెప్పారు. 56 స్పోర్ట్స్ స్కూళ్లను రాష్ట్రస్థాయి అకాడమీలు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లకు అనుసంధానిస్తామని చంద్రబాబు వివరించారు.

## ప్రభుత్వ పాఠశాలలపై కూటమిది అబద్ధాల ప్రచారం జాబ్ క్యాలెండర్‌పై నిరుద్యోగులు హర్షం



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాల విద్యా రంగంపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆరోప ణలు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యా ర్థులు భారీగా తగ్గిపోతున్నారని, కూటమి ప్రభు త్వం మాత్రం అబద్ధపు ప్రచా రాలు చేసుకుం టోందని విమర్శించారు. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖకు చెందిన యూడైస్ ప్లస్ ) గణాంకా లను ఉటంకిస్తూ సోషల్ మీడి యా వేదికగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రైవేటు పాఠశాలల నుంచి 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని ప్రచారం చేసుకోవడంపై జగన్ మండిపడ్డారు. ఇది వాస్తవమైతే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలి కదా? అని ప్రశ్నించారు. కానీ, యూడైస్ గణాంకాల ప్రకారం 2023-24 విద్యా సంవత్సరంతో పోలిస్తే, 2025-26 నాటికి ప్రభుత్వ పాఠశాల ల్లో విద్యార్థుల సంఖ్య 40,50,116 నుంచి 34,93,450కి పడిపోయి ందని, అంటే ఏకంగా 5,56,666 మంది విద్యార్థులు తగ్గిపోయారని జగన్ పేర్కొన్నారు. ఇదే సంఖ్య 45,53,380 నుంచి 48,40,296 కు పెరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల సంఖ్య కూడా 45 వేల ను ంచి 44,222కు తగ్గిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## 629 ఏఈ పోస్టుల భర్తీకి సర్వం సిద్ధం.. నిరుద్యోగులకు మంత్రి కీలక సూచన



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) ఉద్యోగాల భర్తీ పేరుతో నిరుద్యోగులను మోసం చేసేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రంగా హెచ్చరించారు. రాష్ట్రంలోని వివిధ విద్యుత్ సంస్థల్లో 629 ఏఈ పోస్టుల భర్తీ కోసం నిర్వహించనున్న పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. అమరావతిలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మంత్రి ఈ వివరాలను వెల్లడించారు. ఈ పోస్టుల కోసం లక్ష మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని మంత్రి పేర్కొన్నారు. నియామక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ప్రలోభపెట్టే దళారుల మాటలను ఎవరూ నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎవరైనా డబ్బులు ఆశ చూపి మోసం చేయాలని ప్రయత్నిస్తే, బాధితులు నేరుగా ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాల మేరకు, ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తున్నామని గొట్టిపాటి స్పష్టం చేశారు. ఈ నియామకాల ద్వారా విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన వివరించారు.

## వెలిగొండ ప్రాజెక్టు సాకారమయ్యే శుభవేళ - నిర్వాసితుల్లో పునరావాస వెలితి!

**అమరావతి :** దశాబ్దాల నిరీక్షణకు తెరపడుతూ వెలిగొండ ప్రాజెక్టు సాకారానికి చివరి అంకం చేరుకుంది. శ్రీశైలం వరద జలాలను ఈ నెలాఖరులో నల్లమలసాగర్‌లోకి మళ్లించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుండగా, ప్రాజెక్టు కోసం తమ ఇళ్లు, ఊళ్లు, జీవనాధారాలను త్యాగం చేసిన ఏడు వేలకుపైగా నిర్వాసిత కుటుంబాలు కొత్త జీవి తానికి సిద్ధమవుతున్నాయి. దాదాపు 5 లక్షల ఎకరాలకు సాగు నీరు, 15 లక్షల మందికి పైగా ప్రజలకు తాగునీరు ఇచ్చేందుకు సర్వస్వం త్యాగం చేసిన ఈ నిర్వాసితుల సంగతిని గత ప్రభుత్వాలు సరిగా పట్టించుకోలేదు. పునరా వాస ప్యాకేజీ పంపిణీ వేగం పెరిగినా, ఇంటి పట్టాలు, కాలనీల మౌలిక వసతులు, అద్దె ఇళ్ల సమస్య, పశువుల సంరక్షణ వంటి అంశాలపై ప్రభుత్వం మరింత దృష్టి సారించాల్సిన అవసరం కనిపిస్తోంది. రూ.768 కోట్ల ప్యాకేజీ పంపిణీ:



వెలిగొండ ప్రాజెక్టు ముంపు పరిధిలో మొత్తం 7,321 నిర్వాసిత కుటుంబాలు ఉన్నాయి. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన రూ.250 కోట్ల ప్యాకేజీతో కలిపి 6,206 కుటుంబాలకు (84.77 శాతం) మొత్తం రూ.768 కోట్ల పునరావాస ప్యాకేజీ అందింది. మిగిలిన 1,115 కుటుంబాలకు రూ.150 కోట్లు ఈ నెలాఖరులోపు చెల్లించేందు కు చర్యలు తీసుకుంటోంది. పు నరావాసంలో కీలకమైనవి ఇవే: మొత్తం నిర్వాసిత కుటుంబాల్లో స్థలం తామే కొనుక్కుని ఇల్లు కట్టుకుం టామం టూ (వన్‌టైమ్ సెటిల్‌మెంట్)కు 3,359 కుటుంబాలు అంగీకరించాయి. వీరికి ఇంటి స్థలం, నిర్మాణ ఖర్చులు, ఏడాది పాటు కుటుంబ అవసరాల కోసం జీవనాధార భృతి కలిపి రూ.12.91 లక్షల ప్యాకేజీ అందిస్తున్నారు. జూన్? 29న కొంతమ ందికి, ఆగస్టు 19న కొం దరికి ఈ ప్యాకేజీ ఇచ్చారు. ఈ మధ్యే ప్యాకేజీ ఇచ్చినందున ఇంకా ఇంటి నిర్మాణం పూర్తి కాలేదు. అప్పటివరకు అద్దె ఇళ్లలో ఉండేందుకు కొంత గడువు ఇవ్వాలని నిర్వాసితులు కోరుతున్నారు. ప్రభుత్వ స్థలంలో ఇళ్లు నిర్మించుకునే 3,962 కుటుంబాల కోసం 7 పునరావాస కాలనీలు అభివృద్ధి చేస్తున్నారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, పాఠశాలలు, అంగన్‌వాడీలు, పశు వైద్యశాలలు, ఆలయాలు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నారు. గోగులదిన్నె, తోకపల్లి, ఇందుట్ల, ఇడుపూరు-2 పునరావాస కాలనీల్లో పనులు పూర్తయ్యాయి. మరో 3 కాలనీల్లో ఇటీవలే పనులు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం ఈ వసతులు అన్నీ సిద్ధం చేసేందుకు మరో 2 నుంచి 3 నెలలు పడుతుంది. ఈ పనులన్నీ వేగవంతం చేయాలి. నిర్వాసితుల్లో 3,962 కుటుంబాలకు ఇళ్ల స్థలాలు పట్టాలివ్వాలి. పునరావాస కాలనీల్లో ఆ స్థలం ఎక్కడ ఉందో చూపిస్తే ప్యాకేజీ అందుకున్న వారు ఇళ్లు కట్టుకునేందుకు ఆస్కారం ఉంటుంది. ప్యాకేజీతో పాటు పట్టాలిచ్చి, స్థలాలు, చూపిస్తే తాము ఊళ్లు ఖాళీ చేస్తామని నిర్వాసిత కుటుంబాలు చెబుతున్నాయి. ఇల్లు పూర్తయ్యేవరకు ఆ స్థలాల్లో టెంట్ వేసుకుని అయినా జీవనం గడుపుతామంటున్నాయి.

## ఏపీలో సంచలనం సృష్టించిన మద్యం రవాణా కుంభకోణం,

**అమరావతి :** నగేశ్వరరావు అరెస్ట్కేసుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే కీలక పరిమాణం చోటుచేసుకుంది. వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావును హైదరాబాద్? కొండాపూర్?లో ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు నిందితులను ఎన్?ఫోర్స్?మెంట్ డైరెక్టరట్టట్ అరెస్ట్ చేసింది. అరెస్టైన వారిలో కారుమూరి నాగేశ్వరరావు కుమారుడు సునీల్‌కుమార్, ఏపీ బెవరేజెస్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి, రాజ్ కెసిరెడ్డి ఉన్నారు. టెండర్లలో సిగ్మా సప్లై చైన్ సొల్యూషన్స్‌ను వినియోగించినట్లు ఈడీ అనుమానిస్తోంది. ఈ క్రమంలోనే హవాలా లావాదేవీలపైనా దర్యాప్తు ముమ్మరం చేసింది. అసలేం జరిగిదంటే : మద్యం సరఫరా ఆర్డర్ల జారీ ద్వారా ముడుపులు కొల్లగొట్టిన వైఎస్సార్సీపీ ముఠా లిక్కర్ డిపోల నుంచి ప్రభుత్వ దుకాణాలకు రవాణాలోనూ మరో భారీ కుంభకోణానికి



పాల్పడింది. దొంగలు దొంగలు కలిసి ఊళ్లు పంచుకున్నట్లుగా ఆ పార్టీ ముఖ్య నాయకుల్లో పలువురు రెండు, మూడేసి జిల్లాలను వంతులేసుకుని మరీ దోచుకున్నారు. కొందరు నేతలు వారి సంస్థల పేర్లతోనే ఈ దందా నడిపించగా మరికొందరు బినామీలను ముందు పెట్టి వ్యవహారం కానిచ్చారు. ఈ కేసులో ఈడీ, సీఐడీ వర్గాలు వెల్లడించిన, న్యాయస్థానానికి సమర్పించిన నివేదికల ప్రకారం ఈ కుంభకోణానికి సంబంధించిన వివరాలను పరిశీలిస్తే సిగ్మా ముసుగులో సిండికేట్ దందా ద్వారా ప్రభుత్వానికి రూ.195 కోట్ల నష్టం కలిగించారు. ఢిల్లీకి చెందిన 'సిగ్మా సప్లయి చైన్ సొల్యూషన్స్' సంస్థకు ప్రధాన కాంట్రాక్టు దక్కేలా నిబంధనలు మార్చారు. ఒప్పంద కాలాన్ని సంవత్సరంతో పాటు మరో రెండు సంవత్సరాలు పొడిగించారు.: సిగ్మాను కేవలం ఫ్రంట్ కంపెనీగా సిండికేట్? కోసం మాత్రమే వాడారు. రవాణా ద్వారా వచ్చిన ఆదాయంలో 95 శాతం నుంచి 96 అయితే సీఐడీ ప్రాథమిక అంచనాల ప్రకారం ఈ స్కామ్ విలువ రూ.200 కోట్ల నుంచి రూ.400 కోట్ల వరకు ఉండొచ్చని తెలుస్తోంది. దర్యాప్తులో భాగంగా కారుమూరి నాగేశ్వరరావు కుమారుడు కారుమూరి సునీల్, వాసుదేవరెడ్డి, రాజ్ కెసిరెడ్డిని ఈడీ అరెస్ట్ చేసింది. ఈ క్రమంలోనే ఇవాళ కారుమూరి నాగేశ్వరరావును ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు.

## శ్రీశైలం ప్రాజెక్టు జలాశయానికి కొనసాగుతున్న వరద ప్రవాహం

**అమరావతి :** నంద్యాల జిల్లా శ్రీశైలం జలాశయానికి ( వరద ప్రవాహం కొనసాగుతుంది. జూరాల ( నుంచి శ్రీశైలానికి 44,888 క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తుంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులకు గాను 875.90 అడుగులకు నీరు వచ్చి చేరింది. జలాశయం పూర్తిస్థాయి నీటి నిల్వ 215.80 టీఎంసీలకు గాను 167.87 టీఎంసీల నీరు నిల్వ ఉంది. విద్యుదుత్పత్తి ద్వారా 35,315 క్యూసెక్కుల నీరు సాగర్‌కు విడుదల చేస్తున్నారు.



హంద్రీనీవా ఎత్తిపోతల పథకానికి 3,050 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతుంది. కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 2,400 క్యూసెక్కుల వరద ప్రవాహం , పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌కు 8 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతుంది.

# డీలిమిటేషన్ బిల్లు కోసమే లోక్‌సభను ఇంకా కొనసాగిస్తున్నారా'- మోదీ సర్కార్‌పై జైరాం రమేశ్ విమర్శలు



**న్యూ ఢిల్లీ :**పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసినప్ప టికీ, లోక్‌సభను అధికారికంగా ముగించడంలో (ప్రొరోగేషన్) జరుగుతున్న అసాధారణ జాప్య ంపై కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఆదివారం మోదీ సర్కార్?పై తీవ్రస్థాయి లో విమర్శలు గుప్పించారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల ద్వారా నియోజకవర్గాల పునర్విభజ న (డీలిమిటే షన్) బిల్లును ఆమోదింపజేసు కోవడానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రయత్నిస్తున్నారా అని ఎక్స్ వేదికగా ప్రశ్నిం చారు."సాధారణంగా లోక్‌సభ నిరవధికంగా వాయిదా (అడ్జర్నమెంట్ సైన్ డై) పడిన రెండు నుంచి నాలుగు రోజు ల్లోనే సభను అధికారి కంగా ముగిస్తూ (ప్రొరో గేషన్) ఉత్తర్వులు వస్తాయి. కొన్ని సందర్భాల్లో వాయిదా పడిన రోజే ఈ ప్రక్రియ కూడా పూర్తవుతుంది. ఈ లోక్?సభ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడి 10 రోజులు గడుస్తున్నా, సభ ముగింపుపై ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం లేదు. గతంలో 2015 వర్షాకాల సమావేశాల ముగింపునకు 28 రోజులు, 2021లో 20 రోజులు పట్టిన మాట వాస్తవమే. కానీ అప్పట్లో దీని వెనుక ఎలాంటి దురుద్దేశపూర్వక వ్యూహాలు లేవు. మరి ఇప్పుడు జరుగుతున్న ఈ అసాధారణ ఆలస్యానికి కారణం ఏమిటి ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి, డీలిమిటేషన్ బిల్లును ఆమోదిం పజేసుకోవడానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రయత్నిస్తున్నారా అందుకు కావాల్సిన 2/3 వంతు మెజారిటీ కోసం వెతుకుతున్నారా?"-జైరాం రమేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిమ హిళా రిజర్వేష న్‌తో ముడి!మహిళా రిజర్వేషన్ తో ముడిపడి ఉన్న ఈ డీలిమిటేషన్ రాజ్యాంగ సవరణ బిల్లు, అంతకు ముందు జరిగిన బడ్జెట్ సమావేశాల్లో వీగిపోయింది. వాస్తవానికి ఈ బిల్లు ద్వారా లోక్?సభ స్థానాల సంఖ్యలను 850 వరకు పెంచాలని కేంద్రం భావించింది. కానీ 2/3 మెజారిటీ లేకపోవడం తో ఆ బిల్లుకు ఆమోదం లభించలేదు. అందుకే ఆ బిల్లును ఈసారి లోక్?సభలో ప్రవేశపె ట్టేందుకు మోదీ సర్కార్ ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ విమర్శి స్తోంది. దీనిపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ బిల్లును పార్లమెంట్? ముందుకు మళ్లీ ఎప్పుడు తీసుకువస్తామనే దానిపై ప్రభుత్వం ఎలాంటి నిర్దిష్ట కాలపరిమితిని ఖరారు చేయలేదని పేర్కొన్నారు. "మేము ఈ డీలిమిటేషన్ బిల్లును తీసుకువస్తామని ఎప్పుడు చెప్పాం అయితే మీడియాలో కొన్ని ఊహాగాన ాలు వచ్చిన మాట వాస్తవం. దీనిని ఎప్పుడు తీసుకురావాలనేది మా అధినాయకత్వం పూర్తిస్థాయిలో చర్చించిన తర్వాతే నిర్ణయిస్తుం ది" అని స్పష్టం చేశారు.కాగా, కాంగ్రెస్ సహా పలు ప్రతిపక్ష పార్టీలు ఈ డీలిమిటేషన్? బిల్లును మహిళా రిజర్వేషన్లతో ముడిపెడు తున్నాయి. లోక్‌సభలో ప్రస్తుతం ఉన్న స్థానాల పరిమితిలోనే మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. అంతేకాదు తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), శివసేన (యూబీటీ) లాంటి పార్టీల నుంచి ఎంపీలను, బీజేపీ తన అక్కున చేర్చుకుని డీలిమిటేషన్ బిల్లును ఎలాగైనా ఆమోదింపజేసుకోవడానికి ప్రయత్నిస్తోందని ఆరోపిస్తున్నాయి.మోదీ సర్కార్ ప్లాన్ ఇదేనా?కాగా, 2029 ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు వేస్తున్నట్లు సమాచారం. ఇందుకోసం డీలిమిటేషన్ బిల్లు ఆమోదం పొందాల్సి ఉంటుంది. గతంలో కూడా ఈ బిల్లుల ఆమోదం కోసం కేంద్రం ప్రయత్నాలు చేసినప్పటికీ అప్పట్లో తగినంత సంఖ్యాబలం లేకపోవడంతో ముందుకు సాగలేదు. కానీ ఈసారి ఎలాగైనా 2/3 మెజారిటీతో ఆ బిల్లును ఆమోదింపజేసుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.2026 పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 20తో మొదలై, ఆగస్టు 13 వరకు కొనసాగాయి. ఆగస్టు 13 తర్వాత నిరవధికంగా వాయిదా (అడ్జర్నమెంట్ సైన్? డై) వాయిదా పడ్డాయి కానీ, అధికారికంగా ప్రొరోగేషన్ ముగియలేదు. దీనిపైనే కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పిస్తోంది.

# పార్లమెంట్ సమావేశాలు ముగియలేదు, వాయిదానే వేశారు



**న్యూ ఢిల్లీ :**పార్లమెంటు ఉభయసభలు నిరవది కంగా వాయిదాపడి 10రోజులు దాటినా వర్షా కాల సమావేశాలను ప్రభుత్వం ఇంకా అధికారి కంగా ముగించలేదు.లో క్‌సభ, రాజ్యసభ నిరవధి కంగా వాయిదా పడి పది రోజులు గడిచినా, ఇప్పటివరకు సమావేశాల ప్రొరోగ్‌పై అధికారిక ప్రకటన వెలువడలేదు. రాష్ట్రపతి ఇంకా ఉత్తర్వులు జారీ చేయకపోవడంతో ఉత్కంఠ నెలకొంది. ఇలా చేయడం వెనక కేంద్ర ప్రభు త్వ వ్యూహం ఏమైనా ఉందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా మహిళా రిజర్వే షన్ చట్టం అమలుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లును తీసుకొచ్చే అవకాశం ఉందనే ఊహాగానాలు మరోసారి ఊపందుకున్నాయి. పార్లమెంట్ సమావేశాలు నిరవధిక వాయిదా కావడం, 'ప్రొరోగ్' కావడం రెండూ వేర్వేరు. సభలను నిరవధికంగా వాయిదా వేయడాన్ని అడ్జర్న్‌మెంట్ సైన్ డై అంటారు. అయితే రాష్ట్రపతి అధికారికంగా సమావేశాన్ని ముగిస్తూ ప్రకటన జారీ చేసినప్పుడే ప్రొరోగేషన్ పూర్తవు తుంది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం రాష్ట్రపతి, కేంద్ర ప్రభుత్వ సిఫార్సుతో పార్లమెంట్ సమావేశాలను పిలుస్తారు, ముగిస్తారు. సాధారణంగా ఉభయ సభలు నిరవధికంగా వాయిదా పడిన రెండు నుంచి నాలుగు రోజుల్లోనే ప్రొరోగేషన్ జరగుతుంది. ఉదాహరణకు ఈ ఏడాది బడ్జెట్ సమావేశాలు ఏప్రిల్ 18న ముగియగా, ఏప్రిల్ 20న ప్రొరోగేషన్ ఉత్తర్వులు జారీ చేశారు. కానీ వర్షాకాల సమావేశాల విషయంలో మాత్రం పది రోజులు గడిచినా ఆ ఉత్తర్వులు జారీ కాలేదు.కీలక బిల్లుపై కేంద్రం వ్యూహమా?ఈ ఆలస్యానికి కారణం ఏంటన్న దానిపై అధికారికంగా ఎలాంటి స్పష్టత లేకపోయినా, మహిళా రిజర్వేషన్‌కు సంబంధించిన చట్ట సవరణపై ఊహాగానాలు ఊపందుకున్నాయి. 2029 లోక్‌సభ ఎన్నికలకు ముందే మహిళా రిజర్వేషన్‌ను అమల్లోకి తీసుకురావడానికి అవసరమైన రాజ్యాంగ సవరణను కేంద్రం ముందుకు తీసుకురావచ్చనే ప్రచారం జరుగుతోంది. మహిళలకు లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే చట్టం ఇప్పటికే ఆమోదం పొందింది. అయితే జనగణన, నియోజకవర్గాల పునర్విభజన అనంతరం ఈ రిజర్వేషన్లను అమలు చేయాలని నిబంధనలు ఉన్నాయి.

# కేంద్రం ఇచ్చిన హామీల అమలుపై సోమవారం సీజేపీ సమీక్ష



కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై అసంతృప్తి వ్యక్తం కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)మరోసారి ఉద్యమ బాట పట్టేందుకు సిద్ధమవుతోంది. జులై 25న దేశవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనను విరమించినప్పటికీ, కేం ద్రం నుంచి హామీల అమలుపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి సమాచారం అందలే దని పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలో సోమ వారం జాతీయ కార్యవర్గ సమావేశం నిర్వహిం చి తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకో నున్నట్లు వెల్లడించింది.యువతకు ప్రభుత్వం మాటిచ్చినందువల్లనే తాము విశ్వాసంతో ఆందోళనను విరమించుకు న్నామని అయితే ఆ "విశ్వాసాన్ని" "బలహీనత"గా భావించబోమని సీజేపీ స్పష్టం చేసింది. ఈరోజు జరిగే సమావే శంలో తీసుకునే నిర్ణయాలకు మద్దతివ్వడానికి విద్యార్థులు, యువత, వాలంటీర్లు సిద్ధంగా ఉండాలని సీజేపీ కోరింది. ఆర్టికల్ 142 ప్రకారం కేసులను కొట్టివేసే అధికారాలను పరిశీలించడానికి దేశ వ్యాప్తంగా విద్యార్థులు, నిరసనకారులపై నమోదైన ఎఫ్?ఐఆర్ జాబితాను అందించాలని అత్యున్నత ధర్మాసనం కేంద్రాన్ని మూడుసార్లు కోరింది. అయితే.. .కేంద్ర ప్రభుత్వం ఆ జాబితాను అందించేం దుకు ముందుకు రాలేదని సీజేపీ తెలిపింది. దీన్ని బట్టి ప్రభుత్వం యువతరానికి "మోసం" చేస్తున్నట్లు కనిపిస్తోందని సీజేపీ స్పోక్‌పర్సన్స్ సౌరవ్ దాస్, రత్న సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. హామీలను నీరుగార్చడాన్ని దేశ యువతకు చేసే "విశ్వాసఘాతుకం"గా పరిగణిస్తామని సీజేపీ హెచ్చరించింది. ఈరోజు జరిగే జాతీయ కార్యవర్గ సమావేశం పరిస్థితిని అంచనా వేసి సీజేపీ తదుపరి కార్యాచరణను నిర్ణయించనున్నట్లు తెలుస్తోంది.

# ప్రపంచ నౌకా నిర్మాణ కేంద్రంగా మారగల సత్తా భారత్‌కు ఉంది



: ప్రపంచ నౌకా నిర్మాణ కేంద్రంగా మారగల సత్తా భారత్?కు ఉందని రక్షణ మంత్రి రాజ్?నాథ్ సింగ్ తెలిపారు. నౌకా నిర్మాణ రంగంలో ఏర్పడిన అవకాశాలను భారత్ అందిపుచ్చుకోవాలని అన్నారు. బంగాల్?లోని కోల్‌కతా నుంచి గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ (జీఆర్?ఎస్?ఈ), యంత్ర ఇండియా లిమిటెడ్ విస్తరణకు సంబంధించిన రూ.3,500 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు ఆదివారం ఆయన వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు.ప్రపంచ నౌకా నిర్మాణ రంగంలో ప్రస్తుతం ఒక రకమైన ఖాళీ ఏర్పడుతోందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈ అవకాశాన్ని భారత్ ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. భారత్ ప్రపంచ షిప్‌బిల్డింగ్ హబ్‌గా మారగలదని అన్నారు. రక్షణ రంగంలో స్వావలంబన సాధించాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి ఈ ప్రాజెక్టులు దోహదం చేస్తాయని చెప్పారు. దేశీయంగా యుద్ధ నౌకల తయారీ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు విదేశాలపై ఆధారపడటాన్ని మరింత తగ్గించేందుకు ఇవి ఉపయోగపడతాయని వివరించారు.పరిశ్రమలకు కొత్త ఊపుబంగాల్‌లో పారిశ్రామిక రంగంలో కొత్త మార్పు కనిపిస్తోందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. గతంలో రాష్ట్రం నుంచి పరిశ్రమల మూసివేతలు, లాకౌట్ల వార్తలు ఎక్కువగా వచ్చేవని, ఇప్పుడు కొత్త ప్రాజెక్టుల ప్రారంభ వార్తలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. కొత్త పెట్టుబడులతో పరిశ్రమలకు ఊతం లభించడంతో పాటు భారీగా ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని చెప్పారు. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ( రక్షణ ఉత్పత్తి రంగంలో భాగస్వాములు కావడానికి అవకాశాలు పెరుగుతాయని వివరించారు.'స్వావలంబనకు ఇవి కీలక అడుగులుదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంలో రక్షణ రంగానికి కీలక స్థానం ఉందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఎర్రకోట నుంచి ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తావించిన సప్తధార అభివృద్ధి మార్గాల్లో రక్షణ రంగం కూడా ఒకటని గుర్తుచేశారు. దేశ రక్షణ అవసరాలను సాధ్యమైనంత వరకు దేశీయంగానే తీర్చాలన్న లక్ష్యంతో కేంద్రం ముందుకు సాగుతోందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ రంగ సంస్థల మౌలిక వసతులను బలోపేతం చేయడం కీలకమని పేర్కొన్నారు. ఈ పెట్టుబడులు కేవలం నేటి అవసరాల కోసం కాదని, భవిష్యత్తు కోసమని అన్నారు. సుమారు రూ.3,500 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశామని, భారత్ నిర్మాణంలో ఇవి కీలక అడుగులని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.800కు పైగా నౌకల నిర్మాణంజీఆర్?ఎస్?ఈ పనితీరును రక్షణ మంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. సంస్థ ఇప్పటివరకు 800కు పైగా నౌకలను నిర్మించిందని తెలిపారు. అధునాతన సముద్ర నౌకల తయారీలో దేశీయ సామర్థ్యాన్ని పెంచుతూ, విదేశీ వనరులపై ఆధారపడటాన్ని తగ్గించడంలో జీఆర్?ఎస్?ఈ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఇక్కడే ఏఎన్?ఎస్ ద్రోణగిరి వంటి యుద్ధ నౌకలు నిర్మించబడ్డాయని గుర్తుచేశారు. సవాళ్లను స్వీకరిస్తూ ముందుకు సాగుతున్న జీఆర్?ఎస్?ఈకి నవరత్న హోదా దక్కడం అభినందనీయమన్నారు. రక్షణ పరిశ్రమలో యంత్ర ఇండియా లిమిటెడ్ కూడా కీలక భాగస్వామిగా ఎదుగుతోందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. 2021 అక్టోబర్‌లో కార్యకలాపాలు ప్రారంభించినప్పటి నుంచి సంస్థ ఆర్థిక, నియంత్రణ పరంగా మంచి పనితీరును కొనసాగిస్తోందని పేర్కొన్నారు.ఈ ఐదు ప్రాజెక్టుల్లో మూడు జీఆర్?ఎస్?ఈకి సంబంధించినవి కాగా, మరో రెండు యంత్ర ఇండియా లిమిటెడ్‌కు చెందినవి. నౌకా నిర్మాణం, యుద్ధ నౌకల మరమ్మతులు, ఆధునికీకరణ వంటి కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు జీఆర్?ఎస్?ఈ చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో కోల్‌కతాలోని శ్యామ ప్రసాద్ ముఖర్జీ పోర్టుతో జీఆర్?ఎస్?ఈ రెండు చిన్న షిప్‌యార్డుల కోసం లీజు ఒప్పందాలు కుదుర్చుకుంది. హూగ్లీ నదికి ఇరువైపులా ఈ షిప్‌యార్డులు ఏర్పాటు కానున్నాయి. వీటితో పాటు రైచక్ ప్రాంతంలో నదీ తీరాన ఉన్న 32 ఎకరాల స్థలాన్ని కూడా జీఆర్?ఎస్?ఈ తన కార్యకలాపాల విస్తరణకు వినియోగించుకోనుంది. దీంతో యుద్ధ నౌకల నిర్మాణం, రీఫిట్ సామర్థ్యాలు మరింత పెరగనున్నాయి.

# 2035 నాటికి భారత సొంత అంతరిక్ష కేంద్రం ఏర్పాటు




అంతరిక్ష రంగంలో భారత్ మరో కీలక మైలురాయిని చేరుకునే దిశగా అడుగులు వేస్తోంది. 2035 నాటికి సొంత అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసే దిశగా భారత్? కృషి చేస్తున్నట్లు ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ తెలిపారు. ప్రతిపాదిత భారతీయ అంతరిక్ష కేంద్రంలోని తొలి మాడ్యూల్‌కు ఇప్పటికే ఆమోదం లభించిందని వెల్లడించారు. గగన్‌యాన్ మానవ సహిత అంతరిక్ష యాత్రతో పాటు స్పేస్ స్టేషన్ ఏర్పాటుపై కూడా ఇస్రో దృష్టి సారించిందని చెప్పారు.2035 నాటికి భారతీయ అంతరిక్ష కేంద్రంఅహ్మదాబాద్‌లో ఆదివారం నిర్వహించిన మూడో జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకల్లో వి.నారాయణన్ పాల్గొని ప్రసంగించారు. అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన పురోగతిని వివరించారు. 64 ఏళ్ల క్రితం ప్రారంభమైన భారత అంతరిక్ష కార్యక్రమం, ప్రస్తుతం అనేక రంగాల్లో ప్రజలకు నేరుగా ఉపయోగపడే స్థాయికి చేరుకుందని అన్నారు."ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అనేక కీలక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. గగన్‌యాన్ కార్యక్రమంపై పని చేస్తున్నాం. అలాగే మన సొంత అంతరిక్ష కేంద్రం అయిన భారతీయ అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసే దిశగా ముందుకు వెళ్తున్నాం. తొలి మాడ్యూల్‌కు ఇప్పటికే ఆమోదం లభించింది. 2035 నాటికి అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం."-డాక్టర్ వి. నారాయణన్, ఇస్రో ఛైర్మన్50కిపైగా రంగాల్లో అంతరిక్ష సేవలుభారత్ అంతరిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన సమయంలో ప్రధానంగా ఉపగ్రహాలు, ప్రయోగ వాహనాల సామర్థ్యాలను అభివృద్ధి చేయడంపైనే దృష్టి పెట్టిందని ఇస్రో చీఫ్ తెలిపారు. ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారిందన్నారు. భూ పరిశీలన, రిమోట్ సెన్సింగ్, టెలికమ్యూని కేషన్లు, టెలివిజన్ ప్రసారాలు, టెలి-ఎడ్యుకేషన్, విపత్తుల ముందస్తు హెచ్చరికలు, నావిగేషన్, రక్షణ, భద్రత, రియల్‌టైమ్ పర్యవేక్షణ, ట్రాకింగ్ వంటి 50కిపైగా రంగాల్లో అంతరిక్ష ఆధారిత సేవలను భారత్ అందిస్తోందని చెప్పారు. అంతరిక్ష సాంకేతికత సామాన్యుల జీవితాల్లో నూ కీలకంగా మారిందని నారాయణన్ పేర్కొన్నారు.గగన్‌యాన్‌పై ప్రత్యేక దృష్టిభారతీయ అంతరిక్ష కేంద్రంతో పాటు గగన్‌యాన్ కార్యక్రమం కూడా దేశానికి అత్యంత ప్రతిష్ఠాత్మకమైనదని నారాయణన్ అన్నారు. మానవులను అంతరిక్షంలోకి పంపే ఈ కార్యక్రమం కోసం ఇస్రో పలు దశల్లో పరీక్షలు, సాంకేతిక అభివృద్ధి చేపడుతోంది. భవిష్యత్తులో భారత్ స్వతంత్రంగా మానవ అంతరిక్ష యాత్రలు చేపట్టే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడంలో గగన్‌యాన్ కీలక పాత్ర పోషించనుంది. దీనికి కొనసాగింపుగా భారతీయ అంతరిక్ష కేంద్రం ఏర్పాటు కానుంది.చంద్రయాన్-3 విజయంతో జాతీయ అంతరిక్ష దినోత్సవంమూడో జాతీయ అంతరిక్ష దినోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్ కూడా పాల్గొన్నారు. చంద్రయాన్-3 విజయాన్ని ఆయన గుర్తుచేశారు. చంద్రయాన్-3 ల్యాండర్ 2023 ఆగస్టు 23న చంద్రుడి దక్షిణ ధ్రువ ప్రాంతానికి సమీపంలో విజయవంతంగా దిగింది. ఈ చారిత్రాత్మక విజయానికి గుర్తుగా ఏటా ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని నిర్వహిస్తున్నా రు. చంద్రయాన్-3 ల్యాండర్ దిగిన ప్రదేశానికి "శివ శక్తి పాయింట్" అని పేరు పెట్టిన విషయాన్ని షెఖావత్ ప్రస్తావించారు. చంద్రుడి దక్షిణ ధ్రువ ప్రాంతానికి సమీపంలో సాఫ్ట్ ల్యాం డింగ్ చేసిన తొలి దేశంగా భారత్ నిలిచిందని తెలిపారు.ప్రైవేట్ రంగానికి అవకా శాలుభారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యం పెరగడం దేశానికి కొత్త అవకాశాలను తెరిచిందని కేంద్ర మంత్రి అన్నారు. అంతరిక్ష రంగంలో ప్రైవేటీకరణ, భాగస్వామ్యానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని చెప్పారు. ప్రైవేట్ కంపెనీల రాకతో ఉపగ్రహాల తయారీ, పేలోడ్ల అభివృద్ధి, ప్రయోగ వాహనాల తయారీ, అంతరిక్ష ఆధారిత అప్లికేషన్ల అభివృద్ధి వంటి రంగాల్లో వేగం పెరిగిందన్నారు. ఇస్రోపై పనిభారం తగ్గలేదని, అదే సమయంలో దాని సామర్థ్యం అనేక రెట్లు పెరిగిందని షెఖావత్ తెలిపారు. గతంతో పోలిస్తే అప్లికేషన్ల అభివృద్ధి, ఉపగ్రహాల తయారీ, పేలోడ్ల రూపకల్పన, ప్రయోగాలకు పట్టే సమయం గణనీయంగా తగ్గిందని పేర్కొన్నారు.

# ఇప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే మా దేశం ముక్కలవుతుంది: ఉక్రెయిన్ అధ్యక్షుడు



: ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికలు నిర్వహిస్తే తమ దేశం ముక్కలైపోతుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ హెచ్చరించారు. ఎన్నికలు నిర్వహిం చాలన్న మాజీ రక్షణ శాఖ మంత్రి సూచనను తోసిపు చ్చారు. 'ఈ యుద్ధ సమయంలో ఎన్నిక లు నిర్వహించడం చాలా రిస్క్‌తో కూడుకున్న విషయం. ఈ పరిస్థితుల్లో ఎన్నికలంటే సునా మీనే.. దేశం ముక్కలైపోతుంది. దేశాన్ని నాశ నం చేయాలనుకుంటే ఎన్నికలకు వెళ్లొచ్చు' అని జెలెన్‌స్కీ హెచ్చరించారు. రష్యాతో యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుతం ఉక్రెయిన్‌లో మార్షల్ లా అమలవుతోంది. ఇందులో భాగంగా ఎన్నికల నిర్వహణను సస్పెండ్ చేశారు. ఈ నిర్ణయానికి ప్రజలు కూడా మద్దతు ఇస్తున్నారు.ఇటీవల రక్షణ మంత్రి మిఖైలో ఫెడ రోవ్‌ను జెలెన్‌స్కీ తొలగించడం ఉక్రెయిన్‌లో కలకలానికి దారి తీసింది. వందల మంది సామాన్య ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసన తెలిపారు. ఈ క్రమంలో మాజీ మంత్రి ఫెడ రోవ్ ఎవ్వరూ ఊహించని విధంగా ఎన్నికల అంశాన్ని తెరపైకి తెచ్చారు. అయితే, ఇందుకు కావాల్సిన ప్రణాళికను మాత్రం ఆయన వెల్లడించలేదు. ఈ వ్యాఖ్యలు ఆయన మద్దతు దారులకు కూడా రుచించలేదన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో ఆదివారం జరిగిన పత్రికా సమావేశంలో జెలెన్‌స్కీ ఫెడరో వ్‌పై విమర్శలు గుప్పించారు. 'ఆయన తప్పుడు మార్గంలో వెళుతున్నట్టు ఉంది. లేదా ఎవరైనా ఆయనను తప్పుదారి పట్టిస్తున్నారేమో' అని జెలెన్‌స్కీ అన్నారు.యుద్ధం విషయంలో మిలిటరీ అనుసరిస్తున్న వైఖరిని మాజీ మంత్రి ఫెడరోవ్ తప్పుబట్టడం తాజా వివాదానికి నాంది పలికింది. మొదట్లో సామాన్య ప్రజలు అనేక మంది ఫెడరోవ్‌కు మద్దతుగా నిలిచారు. జెలెన్‌స్కీ మాత్రం ఆర్మీని అవమానించవద్దని అన్నారు. అయితే, పెరగకూడదని నేను నమ్ము తాను' అని కూడా జెలెన్‌స్కీ అన్నారు. ఉక్రెయిన్ మిలి టరీ, నాయకత్వ తీరుతెన్నులను ఆధుని కీకరించాలని ఫెడరోవ్ పట్టుబట్టారు. కానీ మిలిటరీ నాయత్వం ఈ సూచనను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ వివాదంతో చివరకు ఫెడ రోవ్ తన పదవిని పోగొట్టుకోవాల్సి వచ్చింది.

మన విశ్వం
VOICE OF THE PEOPLE-POWER OF TRUTH
తెలుగు వార్తా దినపత్రిక
సోమవారం ,
ఆగస్టు 24, 2026



# బంగ్లాను బండకేసి కొట్టిన ఆస్ట్రేలియా! దెబ్బకు 2 రోజుల్లోనే మ్యాచ్ క్లోజ్



డార్విన్ టెస్టులో చారిత్రాత్మక విజయం సాధించి ఆస్ట్రేలియాపై పైచేయి సాధించిన బంగ్లాదేశ్‌కు రెండో టెస్టులో మాత్రం ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. మక్కే వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్, 51 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్ కేవలం 95 పరుగులకే ముగియడంతో మ్యాచ్ రెండో రోజుకే పూర్తయింది. తొలి టెస్టులో చరిత్ర.. రెండో టెస్టులో ఘోర పతనండార్విన్‌లో బంగ్లాదేశ్ అద్భుత ప్రదర్శన చేసింది. ఆస్ట్రేలియాను తక్కువ స్కోరుకే ఆలౌట్ చేసి, తొలి ఇన్నింగ్స్‌లో 426 పరుగుల భారీ స్కోరు సాధించింది. హసన్ మహమూద్ బౌలింగ్‌లో తొమ్మిది వికెట్లు, తంజిద్ హసన్ సెంచరీతో పాటు మెహిదీ హసన్ మిరాజ్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో బంగ్లాదేశ్ ఆస్ట్రేలియా గడ్డపై తొలి టెస్టు విజయాన్ని నమోదు చేసింది. అయితే ఆ విజయానికి కేవలం ఆరు రోజుల తర్వాతే పరిస్థితి పూర్తిగా మారిపోయింది. మక్కే టెస్టులో బంగ్లా బ్యాటర్లు ఆస్ట్రేలియా పేసర్లను ఎదుర్కోలేకపోయారు.స్టార్క్ విధ్వంసం.. 64 పరుగులకే ఆలౌట్

మ్యాచ్ తొలి బంతికే మిచెల్ స్టార్క్ వికెట్ తీసి బంగ్లాదేశ్ పతనానికి బాటలు వేశాడు. తన తొలి స్పెల్‌లోనే అద్భుతంగా బౌలింగ్ చేసిన స్టార్క్ 6/12 గణాంకాలతో చెలరేగాడు. బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 64 పరుగులకే కుప్పకూలింది. బంగ్లా తొలి ఆరు స్కోర్లు 0, 0, 9, 0, 5, 0గా ఉండటం పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి నిదర్శనం. తొలి ఆరుగురు బ్యాటర్లలో నలుగురు ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరారు.

షరిఫుల్ పోరాటం వృథా

బంగ్లాదేశ్ బౌలింగ్‌లో షరిఫుల్ ఇస్లాం మాత్రం అద్భుతంగా రాణించాడు. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో అతడు 7/48తో చెలరేగాడు. విదేశీ టెస్టులో బంగ్లాదేశ్ బౌలర్ సాధించిన అత్యుత్తమ గణాంకాల్లో ఇది ఒకటిగా నిలిచింది. షోరిఫుల్ ధాటికి ఆస్ట్రేలియా కూడా భారీ స్కోరు చేయలేకపోయింది. కామెరాన్ గ్రీన్ 67, నాథన్ లియాన్ 31 పరుగులతో రాణించడంతో ఆస్ట్రేలియా 210 పరుగులకు ఆలౌటైంది. దీంతో బంగ్లాదేశ్‌పై 146 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది.

రెండో ఇన్నింగ్స్‌లోనూ అదే కథ

146 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన బంగ్లాదేశ్ మళ్లీ కుప్పకూలింది. షాద్మాన్ ఇస్లాం ఒక్క పరుగుకే అవుట్ కాగా, మొమినుల్ హక్ తొలి బంతికే పెవిలియన్ చేరాడు. తంజిద్ హసన్ 9 పరుగులు, లిట్టన్ దాస్ మరోసారి డకౌట్‌గా వెనుదిరిగారు. నజ్ముల్ హొస్సేన్ శాంతో 31, ముష్ఫికుర్ రహీమ్ కొంత ప్రతిఘటన చూపినా మిగతా బ్యాటర్ల నుంచి సహకారం లభించలేదు. చివరకు బంగ్లాదేశ్ 95 పరుగులకే ఆలౌటైంది.సిరీస్ సమం

మిచెల్ స్టార్క్ రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 10 వికెట్లు పడగొట్టి ఆస్ట్రేలియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. కెప్టెన్ పాట్ కమిన్స్ కూడా బౌలింగ్‌లో మెరిశాడు. దీంతో ఆస్ట్రేలియా రెండో రోజు తక్కువ సమయంలోనే మ్యాచ్‌ను ముగించింది. డార్విన్ విజయంతో కొత్త బంగ్లాదేశ్ ఆవిర్భవించిందనే అంచనాలకు మక్కే టెస్టు మాత్రం బ్రేక్ వేసింది. రెండు టెస్టుల సిరీస్ 1–1తో సమం కావడంతో ఇరు జట్ల మధ్య పోటీ మరింత ఆసక్తికరంగా మారింది.

# బంగారం ఎప్పటికీ తుప్పు ఎందుకు పట్టదు?



మానవ చరిత్రలో బంగారానికి ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. ధర ఎంత పెరిగినా షాపులన్ని మహిళలతో కిటకిటలాడుతుంటా యి. మన భారతీయ సాంప్రదాయంలో పసిడికి ప్రత్యేక స్థానముంది. మహిళలకు అత్యంతగా ఇష్టపడేది బంగారం. అయితే బంగారం ఎన్నేళ్ళు అయినా చెక్కు చెదరకుండా ఉంటుంది. వేల సంవత్సరాల క్రితం భూమిలో దాచిన బంగారు నాణాలు, ఆభరణాలు ఈరోజు తవ్వి తీసినా నిన్న మొన్న చేసిన వాటిలాగే తళతళలాడుతూ ఉంటాయి. ఇనుము లాంటి లోహాలు కొద్దిరోజులు తేమ తగిలితేనే తుప్పు పట్టి పాడైపోతాయి. కానీ బంగారం మాత్రం వేల ఏళ్లయినా అలాగే ఉంటుంది. అసలు బంగారం ఎందుకు తుప్పు పట్టదు? దాని మెరుపు ఎప్పటికీ ఎందుకు తగ్గదు? దీని వెనుక ఉన్న ఆసక్తికరమైన సైన్స్ ఏంటో ఇప్పుడు చూద్దాం. 1. రసాయనిక నిష్క్రియాత్మకత: రసాయన శాస్త్రం () ప్రకారం, బంగారం ఒక “నోబెల్ మెటల్” (). అంటే ఇది చాలా జడత్వ స్వభావాన్ని కలిగి ఉంటుంది. వేరే ఇతర మూలకాలతో లేదా రసాయనాలతో ఇది అంత త్వరగా ప్రతిచర్య (తీమ్షుష్) జరపదు. ఆవర్తన పట్టిక () లో బంగారం సంకేతం ). దీని అణు సంఖ్య 79. దీని ఎలక్ట్రాన్ అమరిక చాలా స్థిరంగా ఉంటుంది. అందువల్ల ఇది తన ఎలక్ట్రాన్లను అంత సులభంగా కోల్పోదు. 1. రసాయనిక నిష్క్రియాత్మకత: రసాయన శాస్త్రం () ప్రకారం, బంగారం ఒక “నోబెల్ మెటల్” (). అంటే ఇది చాలా జడత్వ స్వభావాన్ని కలిగి ఉంటుంది. వేరే ఇతర మూలకాలతో లేదా రసాయనాలతో ఇది అంత త్వరగా ప్రతిచర్య (తీమ్షుష్) జరపదు. ఆవర్తన పట్టిక () లో బంగారం సంకేతం ). దీని అణు సంఖ్య 79. దీని ఎలక్ట్రాన్ అమరిక చాలా స్థిరంగా ఉంటుంది. అందువల్ల ఇది తన ఎలక్ట్రాన్లను అంత సులభంగా కోల్పోదు. 2. ఆక్సిజన్‌తో చర్య జరపకపోవడం: ఇనుము తుప్పు పట్టడానికి ప్రధాన కారణం ఆక్సిడేషన్ (. ఇనుము గాలిలోని ఆక్సిజన్, తేమతో చర్య జరిపి ‘ఐరన్ ఆక్సైడ్’ (తుప్పు) గా మారుతుంది. కానీ బంగారం విషయానికి వస్తే గాలిలోని ఆక్సిజన్ లేదా నీటి అణువులు దీనిపై ఎలాంటి ప్రభావం చూపలేవు. బంగారం ఆక్సిజన్‌తో అస్సలు ప్రతిచర్య జరపదు. అందుకే దీనికి ఆక్సైడ్ పొర ఏర్పడదు. ఫలితంగా ఇది ఎప్పటికీ తుప్పు పట్టదు. 2. ఆక్సిజన్‌తో చర్య జరపకపోవడం: ఇనుము తుప్పు పట్టడానికి ప్రధాన కారణం ఆక్సిడేషన్ (). ఇనుము గాలిలోని ఆక్సిజన్, తేమతో చర్య జరిపి ‘ఐరన్ ఆక్సైడ్’ (తుప్పు) గా మారుతుంది. కానీ బంగారం విషయానికి వస్తే గాలిలోని ఆక్సిజన్ లేదా నీటి అణువులు దీనిపై ఎలాంటి ప్రభావం చూపలేవు. బంగారం ఆక్సిజన్‌తో అస్సలు ప్రతిచర్య జరపదు. అందుకే దీనికి ఆక్సైడ్ పొర ఏర్పడదు. ఫలితంగా ఇది ఎప్పటికీ తుప్పు పట్టదు. 3. ఆమ్లాల ) ను సైతం తట్టుకుంటుంది: సాధారణ ఆమ్లాలు () కూడా బంగారాన్ని ఏమీ చేయలేవు. హైడ్రోక్లోరిక్ యాసిడ్ లేదా నైట్రిక్ యాసిడ్ విడివిడిగా బంగారంతో చర్య జరపలేవు. కేవలం నైట్రిక్ యాసిడ్, హైడ్రోక్లోరిక్ యాసిడ్ల మిశ్రమమైన

# ధోని స్ఫూర్తితో సక్సెస్! ఇప్పుడు నాగర్ కర్నూల్ ఎఫ్‌డీఓగా..



లక్ష్య సాధన కోసం నిరంతర శ్రమతో పట్టువదలకుండా ముందుకు సాగితే గమ్యాన్ని తప్పక చేరుకోవచ్చని ఎఫ్‌డీవో యశ్ చంద్ర ప్రకాష్ నిరూపించారు. మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన ఆయన, ఉద్యోగ ప్రయత్నాల్లో ఎన్నోసార్లు ఓటములు ఎదురైనా నిరాశ చెందలేదు. ఆరేళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత అనుకున్న లక్ష్యాన్ని సాధించి నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టారు. మూగజీవులు, వన్యప్రాణులపై ఉన్న ప్రేమ యశ్ చంద్ర ప్రకాష్‌ను అటవీశాఖ వైపు నడిపించింది. 2017 నుంచి యూపీఎస్సీకి సిద్ధమైన ఆయన ఎలాంటి కోచింగ్ సెంటర్‌కు వెళ్లలేదు. ఇంట్లోనే ఉంటూ స్వయంగా నోట్స్ రాసుకుని చదివారు. రోజుకు దాదాపు పది గంటల పాటు కఠోర సాధన చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షల్లో అనేకసార్లు ప్రయత్నించినా తొలినాళ్లలో ఫలితం దక్కలేదు. అయినా ఆత్మవిశ్వాసాన్ని ఏమాత్రం కోల్పోకుండా నిలబడ్డారు.

నాన్నే నా రోల్ మోడల్తన విజయంలో తండ్రి ప్రకాష్ పాత్ర ఎంతో కీలకమని యశ్ వెల్లడించారు. పెద్దగా చదువుకోకపోయినా వ్యాపారంలో విజయం సాధించిన తండ్రి జీవితమే తనకు ప్రధాన ఆదర్శమని చెప్పారు. అలాగే ఎంఎస్ ధోనీ సినిమా తనలో అమితమైన స్ఫూర్తిని నింపిందని గుర్తుచేసుకున్నారు. రాజస్థాన్‌లోని బర్మేర్ జిల్లాకు చెందిన వీరి కుటుంబం పాతికేళ్ల కిందట గుజరాత్‌లోని కచ్ ప్రాంతానికి వలస వెళ్లింది. యశ్ విద్యాభ్యాసమంతా అక్కడే సాగింది. 2017లో ఇందిరాగాంధీ జాతీయ విశ్వవిద్యాలయం నుంచి బీఎస్సీ పూర్తి చేశారు. యూపీఎస్సీకి సిద్ధమవుతున్న సమయంలో స్నేహితుడి ఇచ్చిన సలహా ఆయన జీవితాన్ని మలుపు తిప్పింది. 2023లో హర్యానా గ్రూప్–1 పరీక్ష రాసి బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. ఉద్యోగం చేస్తూనే మరింత పట్టుదలతో చదివి 2024 యూపీఎస్సీ ఫలితాల్లో ఐఎఫ్‌ఎస్ విభాగంలో జాతీయ స్థాయిలో 37వ ర్యాంకు సాధించారు. ముస్సోరీ, గుర్తుచేసుకున్నారు. రాజస్థాన్‌లోని బర్మేర్ జిల్లాకు చెందిన వీరి కుటుంబం పాతికేళ్ల వెళ్లింది. యశ్ విద్యాభ్యాసమంతా అక్కడే సాగింది. 2017లో ఇందిరాగాంధీ జాతీయ డెహ్రాడూన్‌లలో శిక్షణ పూర్తయ్యాక, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భూపాలపల్లిలో రేంజ్ ఆఫీసర్‌గా పనిచేసి ప్రస్తుతం అమ్రాబాద్ ఎఫ్‌డీవోగా బాధ్యతలు స్వీకరించారు.

# బంగారం, వెండి కాదు.. భవిష్యత్తులో దీనిదే హవా.. ఇన్వెస్టర్లకు రాబర్ట్ కియోసాకి బిగ్ అలర్ట్..



ప్రముఖ ఆర్థిక నిపుణుడు, రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి గ్లోబల్ ఇన్వెస్టర్ల దృష్టిని మరో కీలకమైన లోహం వైపు మళ్లించారు. ఇప్పటివరకు బంగారం, వెండి, బిట్‌కాయిన్‌ల గురించి మాట్లాడిన ఆయన.. ఈసారి రాగి భవిష్యత్తుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే రోజుల్లో రాగి మార్కెట్ బూమ్ కాబోతుందని, చాకచక్యంగా ఆలోచించే ఇన్వెస్టర్లకు ఇది గోల్డెన్ ఆపర్చునిటీ అని ఆయన అభిప్రాయపడ్డారు. గత ఏడాది కాలంలోనే రాగి ధరలు సుమారు 50 శాతం పెరిగినప్పటికీ, అసలు పెరుగుదల మున్ముందే ఉందనేది కియోసాకి విశ్లేషణ.దీనికి ప్రధానంగా 3 రంగాలు కారణమవుతున్నాయిఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ -- డేటా సెంటర్లు: ఏఐ టెక్నాలజీ వేగంగా విస్తరిస్తుండటంతో భారీ డేటా సెంటర్ల నిర్మాణం పెరుగుతోంది. వీటిలో విద్యుత్ ప్రసారానికి రాగి అత్యంత కీలకం.ఎలక్ట్రిక్ వాహనాలు: సాధారణ పెట్రోల్, డీజిల్ కార్లతో పోలిస్తే ఎలక్ట్రిక్ వాహనాలలో 3 నుంచి 4 రెట్లు ఎక్కువ రాగిని ఉపయోగిస్తారు.గ్రీన్ ఎనర్జీ -- పవర్ గ్రిడ్లు: సోలార్, విండ్, గ్లోబల్ పవర్ గ్రిడ్ల ఆధునీకరణకు రాగి వినియోగం విపరీతంగా పెరిగింది.ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఏడాదికి 2.8 కోట్ల టన్నులుగా ఉన్న రాగి డిమాండ్.. 2040 నాటికి 4.2 కోట్ల టన్నులకు చేరుకుంటుందని అంచనా.సరఫరా సంక్షోభం -- కాపర్ సిజర్స్ ప్రభావంఒకవైపు డిమాండ్ విపరీతంగా పెరుగుతుంటే, మరోవైపు ప్రపంచ మార్కెట్‌లో రాగి లభ్యత క్రమంగా తగ్గిపోతుంది. ప్రపంచంలోనే అతిపెద్ద రాగి ఉత్పత్తిదారు అయిన చిలీ దేశంలో గనుల ఉత్పత్తి దాదాపు 9.5శాతం పడిపోయింది. గత రెండు దశాబ్దాలుగా మైనింగ్ గనుల్లో లభించే రాగి ఖనిజ నాణ్యత తగ్గిపోయింది. ఫలితంగా గతంలో లభించినంత రాగిని వెలికితీసేందుకు ఇప్పుడు 20శాతం అదనంగా గనులను తవ్వాల్సి వస్తోంది. డిమాండ్ విపరీతంగా పెరగడం, అదే సమయంలో సరఫరా పడిపోవడాన్ని కియోసాకి కాపర్ సిజర్స్‌గా అభివర్ణించారు. ఈ కత్తెర కత్తిరింపు ధోరణి వల్ల రాగి ధరలు భవిష్యత్తులో మరింత మండే అవకాశం ఉంది.ఇన్వెస్టర్లకు కియోసాకి ఇచ్చిన కీలక సూచనలు..సాంప్రదాయ పొదుపు సరిపోదు: బ్యాంకులు, ఫిక్స్‌డ్ డిపాజిట్ల వంటి పాతపద్ధతి పొదుపు మార్గాలకే పరిమితమైతే ద్రవ్యోల్బణం, మారుతున్న ఆర్థిక పరిస్థితుల వల్ల నష్టపోతారని ఆయన హెచ్చరించారు.స్మార్ట్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజీ: “ఏ ఒక్క మైనింగ్ కంపెనీ గెలుస్తుందో ఊహించడం కంటే.. మారుతున్న ఈ గ్లోబల్ ట్రెండ్స్ వల్ల ఎలాంటి పరిస్థితుల్లోనైనా లాభపడే రంగాలు, సంస్థల పై దృష్టి పెట్టడమే ఉత్తమం” అని తన రిచ్ డాడ్

# బుడ్డోడి దూకుడు వెనుక సీక్రెట్ ఏంటి?




జింబాబ్వే పర్యటనలో ఉన్న భారత క్రికెట్ జట్టు తొలి టీ20 పోరులోనే తన విశ్వరూపాన్ని ప్రదర్శించింది. వరుసగా మ్యాచ్‌లు జరుగుతున్న ఈ సుదీర్ఘ సిరీస్‌లో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది మాత్రం భారత్ వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీ. మైదానంలోకి దిగిన నిమిషం నుంచే జింబాబ్వే బౌలర్లపై విరుచుకుపడిన వైభవ్, సిక్సర్లు, ఫోర్ల వర్షం కురిపిస్తూ మైదానాన్ని హోరెత్తించాడు.18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ!హరారే స్పోర్ట్స్ క్లబ్ మైదానంలో వైభవ్ ఆడిన ఇన్నింగ్స్ క్రికెట్ అభిమానులను మంత్రముగ్ధులను చేసింది.కేవలం 19 బంతుల్లో 50 పరుగులు: వైభవ్ కేవలం 18 బంతుల్లోనే తన అర్ధసెంచరీ పూర్తి చేసి, మొత్తం 19 బంతుల్లో 4 ఫోర్లు, 4 భారీ సిక్సర్లతో 50 పరుగులు సాధించాడు.స్ట్రైక్ రేట్ సంచలనం: 263కు పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసి ప్రత్యర్థి బౌలర్లకు కోలుకోలేని షాక్ ఇచ్చాడు.!తిరగరాసిన రికార్డుల చిట్టా..అతిపిన్న వయస్కుడిగా రికార్డు: అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అతి చిన్న వయస్సులోనే అర్ధసెంచరీ సాధించిన ఆటగాడిగా వైభవ్ ప్రపంచ రికార్డు నెలకొల్పాడు.వేగవంతమైన ఫిఫ్టీ: టీ20ల్లో భారత్ తరఫున అత్యంత వేగంగా 50 పరుగులు సాధించిన కొద్దిమంది దిగ్గజ ఆటగాళ్ల సరసన ఈ యువ సంచలనం చోటు దక్కించుకున్నాడు.హరారే గ్రౌండ్‌లో రికార్డు నమోదు: హరారే వేదికగా టీ20 ఇన్నింగ్స్‌లో అత్యుత్తమ స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా కొత్త మైలురాయిని చేరుకున్నాడు. భారత్ ఆధిపత్యం, సిరీస్ సమీకరణాలు..

గత కొన్ని టీ20 మ్యాచ్‌ల్లో హెచ్చుతగ్గులు ఎదుర్కొన్న టీమ్ ఇండియా, ఈ సిరీస్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో బరిలోకి దిగిన భారత యువ జట్టు, వైభవ్ ఇచ్చిన మెరుపు ఆరంభంతో మ్యాచ్‌పై పూర్తి పట్టు సాధించింది. జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా సేన భారత బ్యాటర్ల ధాటికి చేతులెత్తేసింది. బ్యాక్–టు–బ్యాక్ మ్యాచ్‌లతో కొనసాగుతున్న ఈ సిరీస్‌లో భారత్ తమ విజయ పరంపరను ఇలాగే కొనసాగించాలని పట్టుదలగా ఉంది.

# ఆల్‌టైమ్ రికార్డ్ ధరతో పోలిస్తే వెండి రూ.2 లక్షలు తక్కువ! ఇప్పుడు కొంటే..

భారత బులియన్ మార్కెట్‌లో గత కొద్ది నెలలుగా వెండి ధరలు తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నాయి. ఒకప్పుడు వరుస రికార్డులు సృష్టించిన వెండి ధరలు ఇప్పుడు భారీగా క్షీణించాయి. ఈ ఏడాది జనవరిలో వీజశలో వెండి ఫ్యూచర్స్ కిలోకు సుమారు రూ.4.39 లక్షల నుంచి రూ.4.57 లక్షల వరకు ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయిని తాకగా, ప్రస్తుతం ధరలు రూ.2.38 లక్షల నుంచి రూ.2.41 లక్షల పరిధికి పడిపోయాయి. అంటే గరిష్ఠ స్థాయి నుంచి దాదాపు రూ.2 లక్షల నుంచి రూ.2.16 లక్షల వరకు విలువ కోల్పోయింది.కారణాలేంటి?ఈ భారీ పతనానికి అనేక అంతర్జాతీయ కారణాలు ఉన్నాయి. అమెరికా డాలర్ బలపడటం, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు ఎక్కువకాలం అధిక స్థాయిలో ఉండే అవకాశం, పెట్టుబడిదారుల భారీ ప్రాఫిట్ బుకింగ్, అంతర్జాతీయ మార్కెట్లలో రిస్క్–ఆఫ్




సెంటిమెంట్ వెండి ధరలను కిందకు లాగాయి. గతంలో వేగంగా పెరిగిన ధరల్లో ఊహాజనిత కొనుగోళ్లు కూడా ఈ పతనానికి కారణమయ్యాయని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే దీర్ఘకాలిక దృశ్యం మాత్రం పూర్తిగా ప్రతికూలంగా లేదని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. వెండి కేవలం విలువైన లోహమే కాదు, పారిశ్రామిక అవసరాలకు కూడా కీలకమైన ముడిసరుకు. సోలార్ ప్యానెల్లు, ఎలక్ట్రిక్ వాహనాలు (జుఎలు), బ్యాటరీలు, సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ తయారీలో వెండి వినియోగం ప్రతి ఏడాది పెరుగుతోంది. అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా గనుల ఉత్పత్తి అంత వేగంగా పెరగకపోవడంతో డిమాండ్–సరఫరా అంతరం భవిష్యత్తులో ధరలకు మద్దతు ఇవ్వొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.కియోసాకి ఏం చెబుతున్నారంటే..?

రిచ్ డాడ్ పూర్ డాడ్ పుస్తక రచయిత, పెట్టుబడి నిపుణుడు రాబర్ట్ కియోసాకి కూడా వెండిపై ఇప్పటికీ ఆశావహంగానే ఉన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పెద్ద సంక్షోభం వచ్చే అవకాశాలను ప్రస్తావిస్తూ, సంప్రదాయ కరెన్సీల కంటే బంగారం, వెండి, బిట్‌కాయిన్



## నార్త్.. సౌత్.. అనే గొడవ వద్దు.. రాకింగ్ స్టార్ యశ్ స్పీచ్..


హీరో యశ్ తన తాజా చిత్రం టాక్సిక్ ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో ప్రసంగిస్తూ, దేశంలోని నార్త్-సౌత్ విభజనపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో యువతకు స్ఫూర్తినిచ్చే సందేశాన్ని అందించారు. "ఇండియన్ సిస్టంలో చాలా రాష్ట్రాలు ఉన్నాయి. అందరికీ తమ భాష అంటే చాలా ప్రేమ. అయితే, ప్రస్తుతం అందరూ కలిసి రావాల్సిన సమయం ఆసన్నమైంది" అని యశ్ స్పష్టం చేశారు. ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని చూసే వారిని, లేదా ఈ అంశంపై రాజకీయాలు చేయాలనుకునే వారిని ఎవరూ పట్టించుకోవద్దని ఆయన ప్రేక్షకులను, ముఖ్యంగా యువతను కోరారు"మీరు కష్టపడితే, మన దేశంలో ఏ రాష్ట్రానికి వెళ్లినా, ఎక్కడికి వెళ్లినా అదే ప్రేమ దొరుకుతుంది. మన దేశంలో ఎక్కడ నుంచి ఎవరైనా వచ్చి మంచి పని చేసినా, అంతే ప్రేమ మీరు ఇస్తారు. ఆ నమ్మకం నాకు ఉంది" అని యశ్ తన ప్రసంగంలో నొక్కి చెప్పారు. ఈ మాటలు ప్రాంతీయ భేదాలను పక్కన పెట్టి మానవత్వాన్ని, కృషిని గౌరవించాలని సూచిస్తాయి. తన సందేశానికి మరింత బలం చేకూర్చేందుకు, యశ్ ఒక చిన్న స్ఫూర్తిదాయక కథను పంచుకున్నారు. మొట్టమొదట స్టీమ్‌బోట్ ఇంజిన్‌ను ఆవిష్కరించినప్పుడు జరిగిన సంఘటనను ఆయన వివరించారు. "ఫస్ట్ టైం ఎవరో ఒక స్టీమ్‌బోట్ ఇంజిన్ ఇన్వెంట్ చేసినప్పుడు, దే వాంటెడ్ టు షో ఇట్ టు ది హోల్ వరల్డ్ అంట. అప్పుడు అక్కడ ఉన్న సిటీలో ఎవ్రీబడీ వెంట్ టు విట్నెస్ ఇట్. కానీ విట్నెస్ చేసే వెళ్లే మనిషి అందరూ ఏం చెప్పారంట, అరే ఇది ఎలా జరుగుతుంది రా. ఇది ఎలా జరగొచ్చు. ఏదో స్టీమ్ అంట. ఆ స్టీమ్ తో బోట్ ముందు పోతుంది అని. థిస్ విల్ నెవర్ హ్యాపెన్ అని మాట్లాడుతూ, దే వర్ స్పీకింగ్ అబౌట్ ఇట్" అని యశ్ వివరించారు.ప్రజలు స్టీమ్‌బోట్‌ను అనుమానించినా, అది మొదలైందని, ముందుకు కదిలిందని ఆయన గుర్తు చేశారు. "స్టార్ట్ అవ్వలేదురా, స్టార్ట్ అయ్యే ఛాన్సే లేదు అన్నవారు, అది స్టార్ట్ అయ్యాక నోరు మూయలేదు. మూవ్ అవ్వదు అన్నవారు, అది కదిలాక కూడా తమ మాట మార్చుకోలేదు. అది ఆగిపోదు, ఎక్కడో క్రాష్ అవుతుంది, మునిగిపోతుంది అన్నారు" అని యశ్ చెప్పగా, ప్రేక్షకులు ఆలోచనలో పడ్డారు. "సో, వాట్ ఐ యామ్ ట్రైయింగ్ టు టెల్ ఈజ్, లైఫ్‌లో, ఇన్ లైఫ్ మీరేం చేసేకి వెళ్లినా, ఇలాగే మాట్లాడేవాడు మాట్లాడుతూనే ఉంటారు. డోంట్ లిజన్ టు ఎనీబడీ. కీప్ గోయింగ్. సక్సెస్ విల్ బీ యువర్స్. విత్ మై ఎక్స్పీరియన్స్, ఐ హావ్ రియలైజ్డ్ దట్. సో, ఐ వుడ్ లవ్ టు షేర్ దట్ విత్ యు" అని యశ్ తన వ్యక్తిగత అనుభవాన్ని జోడించి యువతకు సందేశమిచ్చారు. జీవితంలో ఎలాంటి ప్రతికూల వ్యాఖ్యలను పట్టించుకోకుండా, తమ లక్ష్యం వైపు దృఢంగా ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ సందేశం సినీ రంగంలో, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనేందుకు స్ఫూర్తినిస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఈ ఈవెంట్ హైదరాబాద్‌లోని మల్లారెడ్డి యూనివర్సిటీలో జరిగింది.

## జిమ్ చేయను.. కానీ రోజూ ఆ ఒక్క పని మాత్రం చేస్తా

తెలుగు చిత్ర పరిశ్రమలో న్యాచురల్ స్టార్ గా పేరు సంపాదించుకున్నారు హీరో నాని. వరుస హిట్లతో ఫుల్ జోష్ మీదున్నారు. ప్రస్తుతం ది ప్యారడైజ్ చిత్రంలో నటిస్తున్నారు. కొన్నినెలలుగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాను త్వరలోనే రిలీజ్ చేయనున్నారు. ఇదిలా ఉంటే.. నాని జిమ్ అసలు జిమ్ చేయరు. ఎప్పుడూ తన జిమ్ వీడియోస్, ఫిట్నెస్ వీడియోస్ సైతం షేర్ చేయరు. గతంలో ఓ ఇంటర్వ్యూలో నాని తన ఈ లుక్ వెనుక ఉన్న రహస్యాలను, తన వ్యక్తిగత ఫిట్‌నెస్ మంత్రాలను వెల్లడించారు. తాను జిమ్‌కు వెళ్లకపోయినా, ఎప్పుడూ ఫిట్‌గా, ఆరోగ్యంగా ఎలా ఉండగలరో ఆయన వివరించారు. కొత్త సినిమా హాయ్ నాన్నలో యవ్వనంగా కనిపించడం గురించి అడిగినప్పుడు, నాని దీనికి అనేక కారణాలు ఉన్నాయని తెలిపారు. "కొద్దిగా బరువు తగ్గాను. దసరా తర్వాత గడ్డం తీసి, హెయిర్ స్టైల్ మార్చడం వల్ల లుక్ మారింది. కొంచెం హెయిర్ గ్రూమ్డ్ గా ఉంది. చిన్న స్టబుల్ (గడ్డం) ఉండటం వల్ల కూడా నీట్‌గా కనిపిస్తుంది. అలాగే, నా కాస్ట్యూమ్స్, ముంబైకి చెందిన ఓ ఆపరేటెడ్ కంపెనీ డిజైన్ చేయడం వల్ల ఒక క్లాస్ ఉంది. అన్నిటికంటే ముఖ్యంగా, సినిమాటోగ్రాఫర్ సాను జాన్ వర్గీస్ ఒక మెజీషియన్ లాంటివారు. ఆయన బ్రిలియంట్ సినిమాటోగ్రఫీ వల్ల నాకు ఒక మంచి లుక్ వచ్చింది. ఇవన్నీ కలిపి నాకు ఈ యంగ్ లుక్ రావడానికి దోహదపడ్డాయి" అని నాని స్పష్టం చేశారు. శారీరక శ్రమ, ఆహారపు అలవాట్లపై తన అభిప్రాయాలను వెల్లడిస్తూ, తాను జిమ్‌లో అధిక వ్యాయామాలు, స్ట్రెంత్ ట్రైనింగ్ లేదా వెయిట్ లిఫ్టింగ్ చేయనని నాని తెలిపారు. "నేను కేవలం కార్డియో మాత్రమే చేస్తాను. నేను ఎప్పుడూ స్థిరమైన బరువును కలిగి ఉంటాను. దీనికి ప్రధాన కారణం నేను నిరంతరం పని చేయడమే" అని నాని అన్నారు. "పని చేయడమే అత్యంత ముఖ్యమైన విషయం. మనం ఇంట్లోనే కూర్చుంటే సహజంగానే బరువు పెరుగుతాం. పనిలో నిమగ్నమైతే మనం ఫిట్‌గా ఉండగలం" అని ఆయన వివరించారు. ఆహారపు అలవాట్ల విషయానికి వస్తే, నాని చాలా విలక్షణమైన పద్ధతిని అనుసరిస్తారు. "నేను ప్రతిదీ, ఏదైనా తింటాను" అని ఆయన చెప్పారు. ఆహార నిపుణుడిగా తాను చెప్పలేనప్పటికీ, తన పరిశీలన ప్రకారం, బరువు తగ్గడానికి డైట్లు పాటించేవారు, కొన్ని ఆహారాలు మానేసినవారు దీర్ఘకాలంలో తిరిగి బరువు పెరుగుతారని ఆయన అభిప్రాయపడ్డారు. "శరీరాన్ని టార్చర్ చేయకూడదు. మానేసి సలాడ్‌లకు మారితే శరీరం దానికి సిద్ధంగా ఉండదని, ఒత్తిడికి గురవుతుందని నాని హెచ్చరించారు. "ఇది నా అవగాహన" అని చెబుతూ, ఇప్పుడు మళ్లీ అందరూ తమ మూలాలకు తిరిగి వస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. ఒకప్పుడు డైట్ల పేరుతో అనేక పద్ధతులు ప్రచారంలో ఉన్నాయని, కానీ అవి దీర్ఘకాలంలో ఆరోగ్యానికి మంచివి కావని అన్నారు. "మీరు ఏదైనా తినండి, కానీ నియంత్రణ, క్రమశిక్షణ కలిగి ఉండండి. అదే జీవితంలో ముఖ్యమైనది" అని నాని తన ఫిట్‌నెస్ గురించి చెప్పుకొచ్చారు.



## నన్ను పెళ్లి చేసుకోవాలంటే ఒక్క మెసేజ్ చేయండి.



.హీరోయిన్ రేఖ వేదవ్యాస్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఆనందం సినిమాతో తెలుగులో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. అప్పట్లో తెలుగులో ఆమె క్రేజీ హీరోయిన్. అయితే చాలా కాలంగా సినిమాలకు దూరంగా ఉన్న ఆమె.. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితం, ప్రేమ, వివాహ బంధాలపై ఆసక్తికర విషయాలు పంచుకుంది. తాను ఇప్పటికీ సింగిల్‌గానే ఉన్నానని, బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌లాగే తాను కూడా సింగిల్‌గా మిగిలిపోతానేమోనని రేఖ సరదాగా అన్నారు. తన సింగిల్ స్టేటస్‌ను ఎవరూ నమ్మడం లేదని, ఎందుకంటే ఎవరో ఒకరు ఉంటారులే అని అందరూ అనుకుంటారని చెప్పుకొచ్చారు. తనకు కాబోయే జీవిత భాగస్వామి ఎలా ఉండాలనే ప్రశ్నకు రేఖ ఆసక్తికర సమాధానమిచ్చారు. పెద్ద ప్లానింగ్ ఏమీ లేదు. వంద పాయింట్ల లిస్టు అనేది యవ్వనంలో ఉండేది. ఇప్పుడు అంతా లేదు, అని ఆమె చెప్పారు. పర్ఫెక్ట్ హ్యూమన్ బీయింగ్ ఎవరూ కాదని, తానూ కాదని అన్నారు. కేవలం మంచి మనసున్న వ్యక్తి అయి, తనను ప్రేమించేవాడైతే చాలని రేఖ స్పష్టం చేశారు. భాగస్వామి ఎత్తు, రంగు వంటివి ముఖ్యం కాదని, హృదయం గొప్పదని, అదే శాశ్వతమని అన్నారు. మెసేజ్ చేయవచ్చని రేఖ ఆహ్వానించారు. అయితే, టైం పాస్ కోసం కాకుండా, సీరియస్‌గా పెళ్లి చేసుకోవాలనుకునేవారు మాత్రమే మెసేజ్ చేయాలని ఆమె షరతు విధించారు. లవ్, క్రష్, ఇన్ఫాట్యుయేషన్, ఆబ్సెషన్ మధ్య వ్యత్యాసాన్ని వివరిస్తూ, క్రష్ అంటే ఒక హీరోపై లేదా కాలేజీలో ఒకరిపై ఇష్టం



## పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్... అబ్బబ్బా.. క్రేజీ జోడి భయ్యా.. ప్రభాస్ సరసన ఆ స్టార్ హీరోయిన్..?

పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక యాక్షన్ డ్రామా 'స్పిరిట్' (రాజూఅతీత్). కాంబినేషన్ ప్రకటన నుంచే ఈ సినిమాపై సినీ ప్రియుల్లోనూ, అభిమానుల్లోనూ అపారమైన అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ఫిల్మ్ నగర్ వర్గాల్లో ఒక ఆసక్తికరమైన వార్త చక్కర్లు కొడుతోంది. ఈ భారీ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కత్రినా కైఫ్ ఒక పవర్ ఫుల్ పాత్రలో కనిపించబోతున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన మాత్రం రాలేదు.

ఇప్పటికే ఈ చిత్రంలో కథానాయికగా 'యానిమల్' ఫేమ్ త్రిప్తి దిమ్రి నటిస్తున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా వెల్లడించింది. అయితే కత్రినా కైఫ్‌ను సెకండ్ హీరోయిన్‌గా కాకుండా, కథలో అత్యంత ప్రాధాన్యత ఉన్న, కథను మలుపు తిప్పే ఒక విశిష్టమైన పాత్ర కోసం సంప్రదించినట్లు టాక్. ఒకవేళ ఇది నిజమైతే, వెండితెరపై ప్రభాస్ - కత్రినా కాంబినేషన్ అభిమానులకు అసలైన విజువల్ ఫీస్ట్‌గా మారనుంది. కత్రినా కైఫ్‌కు తెలుగు పరిశ్రమతో పాత అనుబంధమే ఉంది. గతంలో ఆమె విక్టరీ వెంకటేష్ సరసన 'మల్లీశ్వరి', నందమూరి బాలకృష్ణ సరసన 'అల్లరి పిడుగు' చిత్రాల్లో నటించి తెలుగు ప్రేక్షకులను అలరించారు.

అబ్బబ్బా.. క్రేజీ జోడి భయ్యా.. ప్రభాస్ సరసన ఆ స్టార్ హీరోయిన్..?

ఇప్పటికే ఈ చిత్రంలో కథానాయికగా 'యానిమల్' ఫేమ్ త్రిప్తి దిమ్రి నటిస్తున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా వెల్లడించింది. అయితే కత్రినా కైఫ్‌ను సెకండ్ హీరోయిన్‌గా కాకుండా, కథలో అత్యంత ప్రాధాన్యత ఉన్న, కథను మలుపు తిప్పే ఒక విశిష్టమైన పాత్ర కోసం సంప్రదించినట్లు టాక్. ఒకవేళ ఇది నిజమైతే, వెండితెరపై ప్రభాస్ - కత్రినా కాంబినేషన్ అభిమానులకు అసలైన విజువల్ ఫీస్ట్‌గా మారనుంది. కత్రినా కైఫ్‌కు తెలుగు పరిశ్రమతో పాత అనుబంధమే ఉంది. గతంలో ఆమె విక్టరీ వెంకటేష్ సరసన 'మల్లీశ్వరి', నందమూరి బాలకృష్ణ సరసన 'అల్లరి పిడుగు' చిత్రాల్లో నటించి తెలుగు ప్రేక్షకులను అలరించారు.ఆ తర్వాత పూర్తిగా బాలీవుడ్‌కే పరిమితమైన కత్రినా, చాలా కాలం తర్వాత మళ్లీ ఒక భారీ సౌత్ ఇండియన్ ప్రాజెక్ట్‌లో భాగం కాబోతుండటం విశేషం. ఇప్పటికే ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ, 'స్పిరిట్' షూటింగ్ దాదాపు 40 శాతం పూర్తయిందని వెల్లడించారు. ఇందులో ప్రభాస్ ఐపీఎస్ (ఖాకా) ఆఫీసర్‌గా, మునుపెన్నడూ చూడని అత్యంత పవర్ ఫుల్ ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్నారు. టి-సిరీస్ , భద్రకాళి పిక్చర్స్ సంయుక్తంగా అత్యున్నత

## ఆ ఒక్క హీరోతో 12 సినిమాలు చేస్తే పది హిట్ అయ్యాయి.



దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు సినిమాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వెంకయ్యనాయుడు వంటి ప్రముఖులు కూడా ఆయన సినిమాలు "స్వర్గాన్ని నేలమీదకు దించినట్టు" ఉంటాయని ప్రశంసించారు. ఒక హీరోయిన్‌ను ఇంత అందంగా మరే దర్శకుడు చూపించలేదని, హీరోయిన్ ఎంట్రీ షాట్‌లు పూల మధ్యలో చూపించడం తన ప్రత్యేకత అని వ్యాఖ్యాత అన్నారు. తన కెరీర్ తొలినాళ్లలో "జ్యోతి", "ఆమె కథ", "అమరదీపం" వంటి లేడీ ఓరియెంటెడ్ చిత్రాలతో విజయం సాధించారు రాఘవేంద్రరావు. ఈ చిత్రాల తర్వాత ఇలాంటి అవకాశాలు చాలా వచ్చినా, కేవలం అలాంటి చిత్రాలకే పరిమితం కాకుండా సరైన సమయం కోసం వేచి చూశానని, అది "అడవిరాముడు" చిత్రానికి దారితీసిందని ఆయన వివరించారు. ఎన్టీఆర్ కథానాయకుడిగా రూపొందించిన "అడవిరాముడు" కేవలం 38 రోజుల్లో చిత్రీకరణ పూర్తి చేసుకుని, అప్పట్లో నాలుగు కోట్ల రూపాయల వసూళ్లతో, నేటి ఐదు వేల కోట్ల రూపాయలకు సమానమైన విజయాన్ని సాధించిందని తెలిపారు. ఈ చిత్రం కోసం ఎన్టీఆర్‌ను ఏనుగుపై చూపించే ఆలోచన, కథను అడవి నేపథ్యానికి మలచడం వంటి ఎన్నో

"MANA VISHWAM" vide PRGI Registration No. "TGTEL/26/A4450" Printed by SRI VENKATESWARA PRINTING SOLUTIONS, Published by Nameendla Pramod on behalf of Nameendla Pramod, printed at 11-1/B/42, BPM GREEN LANDS COLONY, PRVATHAPUR, MEDIPALLY MANDAL AND DIVISION, GHMC, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500098 and published at H No 2-96, Geesugonda, Gorrekunta editor Nameendla Pramod. Gmail- manavishwamtelugudaily@gmail.com, Cell- 6305638569